18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 28 జనవరి 2025 | పేజీలు 16

### నారా లోకేష్ యువగళం పాదయాత్ర
# రాష్ట్ర రాజకీయాల్ని మార్చింది

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు - యువగళంకి రెండేళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు**

**యువగళ పాదయాత్రే టీడీపీని అధికారంలోకి తెచ్చింది - రెడ్ బుక్ లో పేరున్న వారిని వదిలేది లేదు..ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా ప్రారంభించిన యువగళం పాదయాత్ర... రాష్ట్ర రాజకీయాల్ని మార్చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా



అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలతో కలిసి

మిగతా 2లో



### జాతీయ రోడ్డు భద్రతపై
## అనంతపురంలో వాకథాన్ విజయవంతం

**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :జాతీయ రోడ్డు భద్రతా నెల-2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకుజరుపుకుంటున్న సందర్భంగా సోమవారం వాకథాన్కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాకథాన్ నగరంలోని కేఎస్ఆర్ కాలేజ్ నుంచి ప్రారంభమై టవర్ క్లాక్ వరకు కొనసాగింది. టవర్ క్లాక్ వద్ద చేరుకున్న తర్వాత, వాకథాన్‌లో పాల్గొన్నవారు మానవ హారం ఏర్పాటు

మిగతా 3లో



## ఆసుపత్రిలో పార్కింగ్ అస్తవ్యస్తం

02

### పర్యవేక్షించే అధికారులు ఎక్కడ..?
### జాడేలేని అధికార యంత్రాంగం
### ప్రభుత్వ ఆసుపత్రి ఖజానాకు గండి

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు పార్కింగ్ లేఖ రోజురోజుకు అస్తవ్యస్తంగా పార్కింగ్ వ్యవహారం నడుస్తోంది. ఈ అంశానికి సంబంధించి ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాల్సిన అధికార యంత్రాంగం కేవలం చుట్టపు చూపుగా పర్యవేక్షిస్తూ రోగుల బాధలు పట్టవా అన్ని దౌర్భాగ్య పరిస్థితిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కల్పించారు. వారి నిర్లక్ష్యపు వ్యవహారానికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ప్రతినెలా వచ్చే వేల రూపాయల ఆదాయం గండి కొట్టింది. గడిచిన రెండేళ్ల కాలంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే ఆదాయానికి సంబంధించి పూర్తిగా చిల్లు పడింది.**

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

**పార్కింగ్ అస్తవ్యస్తం :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్ వ్యవహారం అస్తవ్యస్తంగా మారింది. దీనితో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం దొంగతనాలు చోరీలు జరిగి రోగులు వారి సహాయకులు తీవ్రవస్తులు పడుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఎప్పటికప్పుడు నిత్యం వేల సంఖ్యలో రోగులు వారి సహాయకులు వస్తుంటారు. వారు ఇక్కడ పార్కింగ్ లేక



## ఈ భవనాలు భద్రమేనా?

**రక్షణ చర్యలు పాటించని విద్యాసంస్థలు..**

**కమర్షియల్ కాంప్లెక్స్ లలో కూడా కళాశాలల నిర్వహణ..**

**యాజమాన్యాల నిర్లక్ష్యానికి ఊతమిస్తున్న అధికారుల అవినీతి..**

**ఏ ప్రామాణికంగా కళ్ళు మూసుకుని అనుమతులు ఇస్తున్నారు..?**

**ఇప్పటికే మేడ పై నుంచి దూకి ఇద్దరు విద్యార్థులు బలవన్మరణం**

**తల్లిదండ్రుల గర్భశోకానికి ఎవరిదీ బాధ్యత..?**

**జిల్లా కలెక్టర్ స్పెషల్ డ్రైవ్ పెట్టకపోతే మరింత ప్రమాదం**

04

### పిల్లలు పస్తులు ఉంటే..
## మీరు కూడా పస్తులు ఉంటారు

**సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు, ఇతర సిబ్బందికి ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**

**చెన్నేకొత్తపల్లి బీసీ వసతి గృహంలో సంఘటనపై తీవ్ర ఆగ్రహం**

**విద్యార్థులను వార్డెన్లు సొంత పిల్లల్లా చూసుకోవాలన్న సునీత**

**ప్రభుత్వం పిల్లల కోసం ఎంతో ఖర్చు చేస్తోందన్న పరిటాల సునీత**



చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులను పస్తులు ఉంచి ఇబ్బందులకు గురి చేస్తే.. మీరు కూడా పస్తులు ఉంటారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులు ఆకలితో అలమటించిన విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు ఈరోజు ప్రత్యక్ష్యంగా ఆకస్మిక తనిఖీ చేసి సంఘటనపై తీవ్రంగా స్పందించారు. సోమవారం సాయంత్రం ఆమె బిసి బాలుర, ఎస్సీ బాలికల వసతిగృహాల్ని పరిశీలించారు. మొత్తం వసతి గృహంలో ఉన్న సౌకర్యాలను, విద్యార్థులుండే ప్రతి గదిని పరిశీలించారు. టాయిలెట్స్, వంటశాలను కూడా చూశారు. అనంతరం విద్యార్థులనడిగి అన్ని అంశాలను తెలుసుకున్నారు. అలాగే స్థానికులతో కూడా సమావేశమై పలు అంశాలు తెలుసుకున్నారు. బీసీ వసతి గృహం వార్డెన్ నారాయణ స్వామి హాస్టల్ కి సరిగా రాడని.. పిల్లలకు వచ్చే బడ్జెట్ ను సరిగా ఖర్చు చేయడం లేదన్న ఫిర్యాదులు చేశారు. త్రాగునీరు గొల్లపల్లి నుంచి వస్తాయని.. స్నానానికి బాత్ రూమ్స్ సమస్య ఉందన్నారు. అలాగే టాయిలెట్స్ లేక నిచ్చెన వేసుకొని కాంపౌండ్ బయటకు వెళ్తామని విద్యార్థులన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ బీసీ వసతి

మిగతా 04



### అయినవాళ్లు మోసం చేశారు
## న్యాయం చేయండి

**ఆవేదన వ్యక్తం చేసిన గుండి గాని పల్లి రైతు రమేష్**

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : జిల్లాలోని గుండు గాని పల్లి గ్రామానికి చెందిన రైతు తన అనుకున్న తన తమ్ముడు తనను తీవ్రంగా మోసం చేశాడని తనకు న్యాయం చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అతనితోపాటు మరో రైతు తాను కొనుగోలు చేసిన భూమికి అధికారులు సీజ్ చేశారని తనను కూడా న్యాయం చేయాలని బాధితరైతూ ఆవేదనను వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. వివరాల్లోకి వెళితే గుండి గాని పల్లి గ్రామానికి చెందిన

మిగతా 3లో

## నాలుగు నగరాల ప్రయాణాన్ని ప్రారంభించిన మ్యూజిక్ బూమ్ బాక్స్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నాలుగు నగరాల ప్రయాణాన్ని ప్రారంభించిన సిగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ జనరేషన్ లాడ్జ్ ఒరి జినల్ సౌండ్ బాలీవుడ్ మెలోడీస్, హిప్ హాప్ బీట్స్ యొక్క కలయికను కల సంస్కృతి గేమింగ్ అనుభవాలతో మిశ్రమం చేసింది. భారతదేశపు అత్యంత విజయవంతమైన కళాకారుల ద్వారా పర్ఫామెన్స్ లను అనుభ వించడానికి వేలాది ఔత్సాహికులు ఒకచోట చేరడంతో ఈ సాయంత్రం అనూహ్యమైన ప్రతిస్పందనను పొందింది. ఈ కార్యక్రమం ఉత్సాహ వంతమైన మ్యూజిక్ ఉల్లాసవంతమైన పర్ఫామెన్స్ లు సాటిలేని ఉత్సాహం యొక్క గుర్తుండిపోయే నైట్ ను అందజేసింది. ఈ ఏడాది ఫెస్టివల్ ఉత్తమమైన మ్యూజిక్ గేమింగ్ వినోదాన్ని ఒకచోటకు తీసుకురావడం ద్వారా మరింత ఆదిక్యతను సంపాదించింది.

## తొండపాడు ఈఓగా బాధ్యతలు



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండ పాడు గ్రామంలో వెలసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి దేవాలయం ఇంచార్జి ఈఓగా రామాంజినేయులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న నాగేంద్రరావు సెలవుపై వెళ్లడంతో అయన స్థానంలో తాడిపత్రి విధులు నిర్వహిస్తున్న రామాంజినేయులు ఉన్నతాధికారులు అదేశాల మేరకు బాధ్యతలు తీసుకున్నారు. ఫిబ్రవరి నేలలో జరిగే రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఇంచార్జ్ ఈఓగా బాధ్యత చేపట్టినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది రామకృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారవేదికలో 8అర్జీలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మొత్తం 8 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఇందులో రాయంపల్లి గ్రామానికి చెందిన హరిజన అంజినమ్మ, కురుబ శివరుద్రమ్మ, కురుబ లక్ష్మి, గొల్ల తిప్పక్కలు వితంతు పింఛన్ కోసం వైఎస్సార్సీపీ నాయకుడు జి.రామంజినేయులు ఆధ్వర్యంలో అర్జీలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే పట్టాదారు పాసుపుస్తకాల కోసం నాగిరెడ్డిపల్లి, వేపరాల రైతులు, సర్వే కోసం నాగిరెడ్డి పల్లికి చెందిన ఇద్దరు రైతులు అర్జీలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జూమ్ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఏ శాఖకు చెందిన అర్జీలు ఆయా శాఖకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఇవ్వవచ్చని ఆయన మీడియాకు తెలిపారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించిన పశుసంవర్ధక శాఖ




కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని సోమవారం రోజున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలను జనవరి 20వ తేదీ నుండి 31 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించబడతాయని ఆయన అన్నారు. సోమవారం రోజున ఇప్పేరు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. అందులో 58 పశువుల సాదరన చికిత్సలు, 57 దూడలకు నట్టల నివారణ మందులు, 254పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు చూడి పరీక్ష నిర్ధారణ 14, కృత్రిమ గర్భధారణ 2, మొత్తం 51మంది రైతులు లబ్ది పొందినారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మి, ఏహెచ్ఏ లు భవాని, యశోద, దామోదర్, రామంజి, రఘువర్ధన్ వైద్య సిబ్బంది పాల్గొనగా ఇప్పేరు సర్పంచ్ స్థానిక తెదేపా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్ని మార్చింది

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు భారీ స్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అరాచక పాలనను అంతమొందించేందుకు నారా లోకేష్ యువగళం ద్వారా ముందుకొచ్చారన్నారు. ఆ రోజు పాదయాత్రకు అనేక ఇబ్బందులు కలిగించారని గుర్తు చేశారు. కనీసం మాట్లాడేందుకు స్టేజ్ లు కూడా ఏర్పాటు చేయనివ్వలేదని ఎక్కడికి అక్కడ పోలీసుల ద్వారా అడ్డంకులు సృష్టించారని దగ్గుపాటి విమర్శలు చేశారు. అప్పట్లో వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి క్లీన్ స్వీప్ చేయడంతో అప్పటివరకు నిరుత్సాహంలో ఉన్న టిడిపి క్యాడర్ కు ధైర్యం వచ్చిందన్నారు. అప్పటి నుంచి రెట్టింపు ఉత్సాహంతో టీడీపీ క్యాడర్ మొత్తం పని చేసిందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారానే టిడిపి అధికారంలోకి వచ్చిందన్నారు. కూటమికి 164 సీట్లు వచ్చాయంటే.. అది నారా లోకేష్ వలనే అని ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యానించారు. మా లాంటి యువకులకు అవకాశం ఇచ్చి.. గెలిపించింది కూడా నారా లోకేషేనన్నారు. ఆయన అప్పట్లో రాసిన రెడ్ బుక్ లో పేరున్న ప్రతి ఒక్కర్నీ చట్ట ప్రకారం శిక్షిస్తున్నారని.. జైలుకు కూడా పంపుతున్నారన్నారు. నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందని..

యువగళం పాదయాత్ర అనేక సమస్యలకు పరిష్కారం చూపిందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారామ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, నగర టిడిపి అధ్యక్షుడు ముక్తియార్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మహిళా నాయకురాలు వడ్డే భవాని, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, జె.ఎమ్ భాష, తెలుగు రాష్ట్ర నాయకుడు చీరాల నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, శ్రీధర్ రాయల్, గోపాల్ గౌడ్, కృష్ణమోహన్ నాయుడు, వడ్డే వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, ఓబులేసు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం యస్ఐ టిపి వెంకటస్వామితో మర్యాద పూర్వక భేటీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : కసాపురం స్టేషన్ రూరల్ యస్.ఐ టి.పి.వెంకటస్వామిని గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న మర్యాద పూర్వక భేటీ అయ్యారు. గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ మరియు యస్పి చేతులు మీదుగా ఉత్తమ ప్రసంసా పత్రాన్ని అందుకున్న యస్ఐను జయన్న శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జయన్న చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఎస్సై అభినందిస్తూ మా పరంగా ఏదైనా అవసరం ఉంటే మేము కూడా మీ సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవుతామని తెలిపారు. అంతకు ముందు జయన్న సొంత మండలం కుందుర్పిలో యస్ఐ పనిచేసి బదిలీ మీద కసాపురం స్టేషన్ కు వచ్చారు. కుందుర్పి మండలంలో కూడా ఉత్తమ అధికారిగా అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో శంకర్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పార్కింగ్ అస్తవ్యస్తం

▸▸ మొదటి పేజీ తరువాయి



అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అదేవిధంగా అత్యవసర వైద్య విభాగానికి వెళ్లే సమయంలో కూడా పార్కింగ్ అస్తవ్యస్తంగా ఉండ డంతో రోగులను తరలించే సమ యంలో కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. ఇదేమి వ్యవహారం అంటూ వారు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు.

**పర్యవేక్షించే అధికారులు ఎక్కడ.....? :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అనేక వ్యవహారాలకు సంబంధించి నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. తమ మొద్దు నిద్ర నువ్వు వీడకుండా తమ ఇష్టానుసారంగా విధులను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన అధికారి కార్యాలయం వదిలి రాకపోవడంతో ఇక్కడి సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహారం నడుస్తుం దని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా వారు అందించే మామూళ్ల మత్తులో తూగుతున్న అధికార యంత్రాంగం వారు చేస్తున్న దౌర్భా గ్యపు పనిని పట్టించుకోకుండా గాలికి వదిలేసారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితికి అధికార యం త్రాంగం నిర్లక్ష్యమే ప్రధాన కారణం అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దౌర్భాగ్యపు పరిస్థితుల్లో మార్పు రావాలని కోరుతున్నారు.

**ఆసుపత్రి ఆదాయానికి గండి :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ప్రధానంగా ఆదాయ బర్నర్ అయిన పార్కింగ్ ద్వారా ప్రతినెల వేల డబ్బు ఆదాయంగా వస్తోంది. గత రెండేళ్ల కాలంలో పార్కింగ్ క సంబంధించి ఎవరికి కేటాయిం చకపోవడంతో ఇస్తాను సారంగా వ్యవహారం కొనసాగుతోంది. దీంతో ఇప్పటివరకు లక్షల మేర ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆదాయానికి గండి పడిందని తీవ్రమైన విమర్శిస్తున్నారు. గతంలో వ్యవహరించిన కాంట్రాక్టర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి దాదాపుగా ఏడు లక్షల వరకు ఎలాంటి డబ్బు చెల్లించకుండా వెళ్లిపోయాడని తీవ్రమైన విమర్శలు వినిపిస్తు న్నాయి. ఈ అంశంలో అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆ డబ్బు చెల్లించకుండా అతను కనుమరుగ య్యారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అధికారులు తగిన చొరవ చూపి పార్కింగ్ ఏర్పాటు చేసి దానికి సంబంధించిన ఆదాయాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆదాయం వనరుగా మార్చాలని కోరుతున్నారు.

## 'యువగళం పాదయాత్ర' 2సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి నాయకుల సంబరాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : యువ నాయకుడు నారా లోకేష్ తెలుగు దేశం పార్టీ పునర్జన్మకు మొదటి అడుగు యువగలం పాదయాత్ర నేటితో 2 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వేచ్ఛ ఆంధ్రకు తొలి మెట్టు యువగలం అని, అరాచక పాలనపై ం పోరాట రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక ఘట్టం నారా లోకేష్ నిర్వహించిన యువగలం పాదయాత్ర. 11 ఉమ్మడి జిల్లాలో, 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 256 రోజులు, 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చబండ కార్యక్రమం 312 కిలోమీటర్లు ప్రతి అడుగులో ఆటంకం సృష్టించిన ఎక్కడ తగ్గకుండా సృష్టించిన ప్రతి సమస్యను సవాలుగా స్వీకరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నారా లోకేష్ కృషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సమైక్య క్యాలెండర్ 2025 ను విజయవాడ లోని పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ కృష్ణ తేజ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలను జనాభా మరియు ఆదాయం ఆధారంగా అప్ గ్రేడేషన్ చేయడానికి శ్రీకారం చుడుతున్నందుకు ఏపీపీఎస్ఎఫ్ యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. డైరెక్టర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయడానికి తప్పకకృషి చేస్తామని పంచాయతీ కార్యదర్శులు అందరూ విన్నవించడం జరిగింది. గ్రామ పంచాయతీ పాలనపై తీసుకోబోవు నిర్ణయాలపైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శిల సమైఖ్య నుకూడా భాగస్వామి చేయాలని కోరడమైనది, డైరెక్టర్ సానుకూలంగా స్పందించారుఈ కార్యక్రమంలోడిప్యూటీ కమిషనర్ నాగార్జున ఏపీ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ జనరల్ సెక్రటరీ రమేష్, అనంతపురం జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ, ట్రెజరర్ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేషన్న, షేక్షావలి, సాయిరాం, వెంకటేష్ నాయక్, వినయ్, నాగరాజ్, మనోహర్, వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - గుమ్మనూరు ఈశ్వర్

### కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గుత్తి, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం ముందుకేళ్తుందని యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు నందు ఏడిఏ వేంకట రాముడు అద్యక్షతన నిర్వహించిన కంది కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు  రైతుల పండించిన కందులు గిట్టుబాటు ధర లబించేందంకు కంది కొనుగోలు కేంద్రాలు ఎర్పాటు చేసే దిశగా శ్రీకారం చుట్టారన్నారు. అంతేకాకుండా రైతులు నష్టపోకుండా రైతులు పండించిన పంటలు బయట ధర కంటే అదనంగా రేటు క్వీంటమ్ రూ.7550లు ఎర్పాటు చేశారన్నారు. అనంతరం ఏడిఏ వేంకటరాముడు  మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా కంది కొనుగోలు కేంద్రాలు ఎర్పాటు చేసి మంచి ధర నిర్ణయించరన్నారు. అంతేకాకుండా నాణ్యతను బట్టి ధరతో కొనుగోలు చేస్తారన్నారు. అదేవిధంగా 13000 ఎకారల్లో కంది పంటలు సాగు చేశారన్నారు. ఇప్పటికి 250మంది రైతులు పేర్లను నమోదు చేశారన్నారు. ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ముస్తాక్ హమ్మద్, టిడిపి పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్థివలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, ప్రతాప్, శ్రీపురం సర్పంచ్ లింగమయ్య, మద్దిలేటి పల్లా సాంబశివయాధవ్, రామాంజి రామచంద్ర తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుకు అర్థిక సాయం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని వన్నేదొడ్డి గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ అనే రైతుకు యువనాయకులు గుమ్మనూరు ఈశ్వర్ రూ.10 వేలును సోమవారం అందజేశారు. వన్నేదొడ్డి గ్రామంలో రైతు లక్ష్మీ నారాయణ చెందిన వేరుశేనగ గడ్డి వాము అగ్నికి కాలిపోయిన విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయనతనయుడు గుమ్మనూరు ఈశ్వర్ తో స్థానిక మార్కెట్ యార్డు నం దు. రూ.10లు ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా ప్రభుత్వం తరుపున సహయం అందేలా చేస్తామని రైతుకు భరోసా ఇచ్చారు. అనంతరం అర్థిక సహయం చేసినందకు రైతు గుమ్మనూరు కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు యంకే చౌదరి మండల కన్వీనర్ బర్థివలి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, ప్రతాప్‌తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతపై అనంతపురంలో వాకథాన్ విజయవంతం

▸▸ మొదటి పేజీ తరువాయి



చేసి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మరియు జేఎన్ టీయూ ప్రిన్సిపాల్ సమక్షంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు మరియు టూ-వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధారణ ఎంతో ముఖ్యమన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ రోడ్డు భద్రతా అవసరంపై ప్రాముఖ్యతను చెబుతూ ప్రసంగించారు. జాతీయ రోడ్డు భద్రతా నెల-2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్నామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. డిటిసి వీర్రాజు మాట్లాడుతూ ఈ వాకథాన్ రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడం మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేసిందన్నారు. కేఎస్ఆర్ కాలేజ్ ఎన్సీసీ కేడెట్లు, జేఎన్‌టీయూ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కేడెట్లు, పోలీస్ శాఖ అధికారులు, డ్రైవింగ్ స్కూల్ విద్యార్థులు మరియు శిక్షకులు, ఆర్డీటీ మరియు కార్డ్ అనే స్వచ్ఛంద సంస్థలు, ఆటోమొబైల్ డీలర్లు, రవాణా శాఖ అధికారులు వాకథాన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు బి. సురేష్ నాయుడు, ఎస్. రమేష్ మరియు ఈ క్రింది మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు (ఎంవీఐలు) డి. శ్రీనివాసులు, వై.సునీత, డి.మనోహర్ రెడ్డి, జె.శ్రీనివాసులు, సి.రఘునాథ్, సి.లహరి, తదితరులు పాల్గొన్నారు.

## అయినవాళ్లు మోసం చేశారు..

# న్యాయం చేయండి





▸▸ మొదటి పేజీ తరువాయి

రమేష్ తన సోదరుడు సతీష్ తన తండ్రి బతికున్న కాలంలో తన పేరు మీద 2006 సంవత్సరంలో 5.40 ఎకరాల పొలాన్ని తనకు రాసిచ్చాడని తెలిపారు. తన తండ్రి 2009లో చనిపోయిన తర్వాత తమకు చెందిన 30 ఎకరాల పొలాన్ని 10 ఎకరాలు తన తల్లి రంగమ్మ పేరు మీద, 10 ఎకరాలు సతీష్ పేరు మీద, మరో 10 ఎకరాలను తన పేరు తన భార్య పేరు మీద పాసుబుక్కులను చేయించుకున్నామని తెలిపారు. అయితే తన తమ్ముడు 2021 సంవత్సరంలో తనకు చెందిన పది ఎకరాల పొలంలో 6.50  ఎకరాల పొలాన్ని మరో వ్యక్తికి అమ్మేశాడని తెలిపారు. అయితే ప్రస్తుతం తన భాగంలో ఉన్న పొలాన్ని సైతం అదే విధంగా తమ అమ్మ పేరు మీద ఉన్న కులాన్ని కూడా తనకు భాగం రావాలంటే తమకు తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. గతంలో జరిగిన విషయానికి సంబంధించి అన్ని అంశాలను పరిశీలించిన తరువాత తమకు న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో పంచుకున్న భూమికి సంబంధించి అతనికి ఎలా భాగం వస్తుందని ప్రశ్నించాడు. ఇలాంటి సమయంలో తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ భూమిని కూడా లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆవేదన చెందాడు. తాను ఎంతో కష్టపడి భూమికి అన్ని విధాలుగా కాపలాగా ఉంటూ కాయ కష్టం చేసుకుంటూ జీవిస్తున్నానని అయితే తన అక్క చెల్లెమ్మలతో కలిసి కోర్టును ఆశ్రయించి కోర్టును సైతం తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాడని తనకు న్యాయం చేయాలంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ అంశంలో న్యాయం చేసే తనను ఆదుకోవాలని కోరాడు.

# ఉత్తమ పనితీరుకు ప్రశంసలు

## ఉత్తమ అవార్డు అందుకున్న ఆర్ఐ టి రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న టి రామకృష్ణ, మండల సర్వేయర్ గా పనిచేస్తున్న రత్నాకర్ బాబు ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంగా నిర్వహించిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆర్ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు  కనబరిచినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రధానం చేసినట్లు సోమవారం ఆర్ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు తెలిపారు. ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ , ఉరవకొండ తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, విధి నిర్వహణలో తమకు  తోడ్పాటు అందించిన సహచర సిబ్బందికి ఉత్తమ అవార్డు గ్రహీతలు ఆర్ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు ధన్యవాదములు తెలిపారు.

# ప్రత్యేక పూజల్లో రెవిన్యూ సిబ్బంది



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో కుందుర్పి తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీసిల్దార్ తిప్పేస్వామితో పాటు వీఆర్వోలు పాల్గొన్నారు. స్థానిక ఎర్రగుంట రోడ్డులో ఉన్న బొమ్మలయుడు శివాలయంలో సోమవారం రుద్రాభిషేకంతో పాటు పలు ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు డిప్యూటీ తహశీల్దార్ ఇతర విఆర్వోలు స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శివమాలాదారులు లక్ష్మణమూర్తి, వీఆర్ఏ ఓబులేష్, గొల్లపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలంలోఅంగన్వాడీ కార్యకర్తల సమావేశం పాల్గొన్న సిడిపిఓ శ్రీదేవి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు బెలుగుప్ప ఎర్రితాత దేవస్థానం నందు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ శ్రీదేవి ఎసిడిపిఓ ఎల్లమ్మ పాల్గొని కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి నెల పిల్లలకు గ్రోత్ కరెక్ట్ గా తీయాలని చెప్పారు. అలాగే పిల్లలకు ప్రీ స్కూల్ వచ్చే విధంగా చూడాలని, ప్రీ స్కూల్ పిల్లలు ఆక్టివిటీస్ క్యాలెండర్లో నమోదు చేసి వాటి ప్రకారం నిర్వహించాలని పిల్లలకు బుక్స్ ఇవ్వాలని, బుక్స్ మీద పిల్లల పేర్లు రాయాలని ప్రతిరోజు పిల్లలకు ఒక గుడ్డు నూరు గ్రాములు బాలమృతం, పాలు ఇవ్వాలి అలాగే ఇంటిని విజిట్ చేయాలని బాలింతలకు వైట్ హైట్ చూడాలని, అంగన్వాడి రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అన్ని అప్డేట్ లో పెట్టుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఎంఎస్‌కే లు, సూపర్వైజర్ అరుణ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేశ్‌ను కలిసిన కొర్రకోడు బిజెపి నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం బిజెపి జిల్లా కిషన్ మోర్చా నాయకులు సోమవారం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ను మర్యాదపూర్వకముగా కలిసి అధ్యక్షునిగా ఎన్నికైనందుకు ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ కొనకొండ్ల రాజేష్ అన్నకు జిల్లా అధ్యక్షుని బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర బిజెపి నాయకులకు జిల్లా బిజెపి నాయకుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన  తెలియజేశారు.  ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కిసాన్ మోర్చా కార్యదర్శి రామాంజనేయులు, బిజెపి ఎస్సీ మోర్చా కూడేరు మండల కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

TGV PROJECTS
& INVESTMENTS PVT LTD
జోడిద్దరమపురం
టోల్ ప్లాజా
గూటి టు
తాడిపత్రి NH-67
EX-SERVICEMAN
VACANCY
AVAILABLE
PLZ CONTACT
THIS NUMBER
भारतीय राष्ट्रीय राजमार्ग प्राधिकरण
National Highways Authority of India
MOBILE NUMBER
63036 57894, 91820 86878







# ఈ భవనాలు భద్రమేనా..?

### ఆర్ఐఓ తీరు మారకపోతే ఉద్యమిస్తాం..



కళాశాలల భవనాలకు అనుమతి ఇవ్వడంలో వెంకటరమణ నాయక్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి ప్రామాణికం లేకపోయినా అనుమతులు మంజూరు చేయడం లేదా రద్దు చేయకపోవడం వెనుక ఆర్ఐఓ అవినీతి ఉంది. ఆర్ఐఓ ఇప్పటికైనా తన తీరు మార్చుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని కుల్లాయి స్వామి హెచ్చరించారు.

**కుల్లాయి స్వామి,**
ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి

### ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో రక్షణ చర్యలు శూన్యం..



ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో రక్షణ చర్యలు శూన్యం. ఏ కళాశాలను చూసిన ఏ పాఠశాలను చూసిన విద్య హక్కు చట్టం మేరకు ఉండాల్సిన రక్షణ చర్యలు ఎక్కడ కనిపించవు. అయినా అధికారులు మామూళ్ల మత్తులో అనుమతులు మంజూరు చేయడం విద్యార్థుల ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. విద్యాశాఖ అధికారులు భద్రత చర్యల విషయంలో నిర్లక్ష్యం విడకపోతే నిరవధిక ఉద్యమానికి పిలుపునిస్తామని పాపిరెడ్డిపల్లి పృథ్వి హెచ్చరించారు.

**పాపిరెడ్డిపల్లి పృథ్వి,**
ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి

### విద్యాసంస్థల రక్షణ చర్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి..



ఉమ్మడి అనంతపురం జిల్లాలోని విద్యాసంస్థల భవనాలలో ఉన్న రక్షణ చర్యలపై తక్షణమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. భద్రత చర్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు.

**పరమేష్,** ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

### విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థలు..

విద్యార్థుల ప్రాణాలతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చెలగాటమాడుతున్నాయి. ఇప్పటికే అనంతపురం జిల్లాలో ఇద్దరు విద్యార్థులు మెడ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నా.. ఆర్ ఐ ఓ స్పందించడం లేదు. ఆర్ ఐ ఓ నిర్లక్ష్యానికి విద్యార్థులు మూల్యం చెల్లించుకునే పరిస్థితి దాపరించింది. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని సిద్దు డిమాండ్ చేశారు.

**సిద్ధూ,**
జనసేన విద్యార్థి విభాగం

- రక్షణ చర్యలు పాటించని విద్యాసంస్థలు..
- కమర్షియల్ కాంప్లెక్స్ లలో కూడా కళాశాలల నిర్వహణ..
- యాజమాన్యాల నిర్లక్ష్యానికి ఊతమిస్తున్న అధికారుల అవినీతి..
- ఏ ప్రామాణికంగా కళ్ళు మూసుకుని అనుమతులు ఇస్తున్నారు..?
- ఇప్పటికే మేడ పై నుంచి దూకి ఇద్దరు విద్యార్థులు బలవన్మరణం
- తల్లిదండ్రుల గర్భశోకానికి ఎవరిదీ బాధ్యత..?
- జిల్లా కలెక్టర్ స్పెషల్ డ్రైవ్ పెట్టకపోతే మరింత ప్రమాదం

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

### కళ్ళున్న కబోదులుగా మారిన విద్యాశాఖ అధికారులు..

పేకమేడల్లా నిర్మించిన విద్యాసంస్థల భవనాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు కళ్ళున్న కబోధులు అని వివిఎస్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్ ఘాటుగా విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు విడిచినా.. ఆర్ఐఓ కు చలనం లేకుండా పోయిందని.. ఐక్య విద్యార్థి పోరాటాలతో అవినీతి అధికారుల మెడలు వంచుతామని వినోద్ హెచ్చరించారు.

**వినోద్,** వివిఎస్ఐవి రాష్ట్ర కార్యదర్శి



ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల భద్రత గాలిలో దీపంగా మారింది. అంతస్తులకు మించి అంతస్తులు నిర్మించి ఎలాంటి భద్రత చర్యలు తీసుకోకపోయినా..విద్యాశాఖ అధికారులు మామూళ్లకు తలోగ్గి అనుమతులు మంజూరు చేస్తున్న కారణంగా విద్యాసంస్థల యాజమాన్యాలు కమర్షియల్ కాంప్లెక్స్ లలో కూడా కళాశాలలో నిర్వహిస్తున్నారు. నాలుగైదు అంతస్తు లు ఉన్న భవనాలకు రక్షణ చర్యల్లో భాగంగా గ్రిల్ కనీసం నెట్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే అనంతపురం జిల్లా కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు మెడ పై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. అయినా విద్యాశాఖ అధికారులు చలనం లేదు. అసలు ఏ ప్రామాణికంగా కళ్ళు మూసుకుని అనుమతులు ఇస్తున్నారన్న ప్రశ్నకు జవాబు చెప్పే ధైర్యం ఏ అధికారికి లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ స్పందించి విద్యాసంస్థల్లో రక్షణ చర్యలపై స్పెషల్ డ్రైవ్ పెట్టకపోతే ఆయా విద్యాసంస్థల ఫీజుల దాహానికి మరిన్ని ప్రమాదాలు బలవన్మరణాలు చోటుచేసుకునే ప్రమాదము లేకపోలేదని విద్యావేత్తలు వాపోతున్నారు. **ఇంకో విద్యార్థి ప్రాణం పోకముందే.. ఏ విద్యార్థి తల్లిదండ్రులకు గర్భశోకం కలగకుండా కలెక్టర్ వినోద్ కుమార్ కార్యోన్ముఖులవుతారా..?**



---

## అహుడ అభివృద్ధికి సంపూర్ణ సహకారం..

**చైర్మన్ వరుణ్‌కు మంత్రి నారాయణ భరోసా..**

**వివిధ ప్రణాళికలపై సుదీర్ఘ చర్చ..**



అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్‌కు తన సంపూర్ణ సహ కారం అందిస్తానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారా యణ అన్నారు. సోమవారం మంగళ గిరిలో అహుడ చైర్మన్ టీసీ వరుణ్ మంత్రి నారాయణను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అహుడ అభివృద్ధి కి సహకారం అందించాలని.. వేగవంతమైన అభివృద్ధికి అవకాశం ఉన్న వివిధ ప్రణాళికలను చైర్మన్ టీసీ వరుణ్ మంత్రి నారాయణ కు వివరించారు. ఇద్దరి మధ్య వివిధ అంశాల గురించి సుదీర్ఘ చర్చ సాగింది. అహుడ అభివృద్ధి విషయంలో మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించడం శుభ పరిణామం అని చైర్మన్ టీసీ వరుణ్ పేర్కొన్నారు.





## పిల్లలు పస్తులు ఉంటే... మీరు కూడా పస్తులు ఉంటారు

▸▸ మొదటి పేజీ తరువాయి

గృహంలో ఆదివారం జరిగిన సంఘటన చాలా బాధాకరమన్నారు. వార్డెన్ పిల్లల్ని ఆకలితో ఉండేలా చేయడం సరైంది కాదన్నారు. ఇంత నిర్లక్ష్యం వహించిన వార్డెన్ పై సస్పెన్షన్ వేటు వేసినట్టు వివరించారు. ఒక విద్యార్థికి ఒక నెలకు 1400 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. వార్డెన్ సరుకులు కొనుగోలు చేసి మెను ప్రకారం టిఫిన్, భోజనం చేయిం చాలన్నారు. వార్డెన్ లేనప్పుడు మరొక వార్డెన్ ఇన్ ఛార్జి గా ఉండాలి.. లేదా పిల్లలకు ఎలాంటి సమస్య రాకుండా వంట వారితో సమన్వయం చేసుకోవాలన్నారు. అలా కాకుండా నారాయణ స్వామి నిర్లక్ష్యం వహించారన్నారు. వసతి గృహంలో భవనం కూడా దెబ్బతిందని చాలా చోట్ల మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం సుమారుగా 40 లక్షల రూపాయలు ఖర్చవుతుందని దీనిపై ఇప్పటికే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు విజ్ఞప్తి చేశామని... మరోసారి దీనిపై మాట్లాడి నిధులు వచ్చేలా చూస్తామన్నారు. జిల్లా కలెక్టర్ తాత్కాలిక మరమ్మతులకు 10లక్షల వరకు మంజూరు చేస్తామని తెలిపారని, విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్న టాయిలెట్స్, ఫ్యాన్ల మరమ్మతులను వెంటనే చేయిస్తామన్నారు. తొందరలో ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహంలో లైట్లు, ఫ్యాన్లు సరిగా పని చేయలేదని చూసి వెంటనే సమస్యలను పరిష్కారానికి స్థానిక మండల కన్వీనర్ కు సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని.. ఖర్చు విషయంలో వెనుకాడటం లేదన్నారు. తాజాగా చెన్నేకొత్తపల్లి ఎస్సీ బాలికల వసతి గృహం మరమ్మతులకు 33.80లక్షలు, ఎస్సీ బాలుర వసతి గృహానికి 32.40లక్షలు మంజూరు చేసినట్టు వివరించారు. వీటితో భవనాల మరమ్మతులు చేపడతామన్నారు. త్వరలో బీసీ వసతి గృహానికి నిధులు వస్తాయన్నారు. ప్రభుత్వం అందించాల్సినవన్నీ ఇస్తున్నా.. వార్డెన్లు, ఇతర సిబ్బంది నిర్లక్ష్యం సరికాదన్నారు. ఇక నుంచి ఇలాంటివి పునరా వృతమైతే చర్యలు తీవ్రంగా ఉంటాయని పరిటాల సునీత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ ఎంపీపీ అమరేంద్ర, మాడెం సూర్యనారాయణ రెడ్డి, దండు ఓబులేసు, స్థానిక తాసిల్దార్ సురేష్ కుమార్ మరియు మండల తెదేపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిపత్రి ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ ఆరవ వార్షికోత్సవం



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** కృష్ణాపురం జీరో రోడ్డులోని యూనియన్ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వార్షికోత్సవానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ గౌరవనీయులు జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరై ఎలక్ట్రీషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ కార్మికులకు దిశా నిర్దేశం చేస్తూ యూనియన్ అభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆరో వార్షికోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు మరియు యూనియన్ గౌరవాధ్యక్షులు బాబా మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ గుర్తింపు కార్డుతో పాటు సురక్ష భీమా,జీవన్ జ్యోతి భీమా,పోస్టల్ భీమా,ఈశ్రమ కార్డ్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో హుసేన్ భాష,రంగనాథ బాబు,అనిల్, శ్రీధర్, నాగేంద్ర, సుబ్రమ ణ్యం, ఇమ్రాన్, నూర్భాష, గజనబి, ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ కార్మికులు పాల్గొన్నారు.

# నార్సింపల్లి తండాను రెవెన్యూ గ్రామంగా మార్చండి

## జాయింట్ కలెక్టర్‌కు అర్జీ ఇచ్చిన సుధాకర్ నాయక్



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం పరిధిలోని నార్సింపల్లి తండా చెందిన ఎన్ పి టి చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో పుట్టపర్తి కలెక్టరేట్ గ్రీవెన్స్ నందు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. బుక్కపట్నం మండలం పరిధిలోని నార్సింపల్ తండా ను రెవిన్యూ గ్రామంగా కొత్తకోట ఉన్నందున 30 కిలోమీటర్ల పరిధిలో రెవెన్యూ సమస్యలు వస్తే కొత్తకోటకు పోవాల్సి వస్తుందని అలాగే గ్రామ సచివాలయానికి సంబంధించి బుక్కపట్నం సచివాలయం 3 కు సచివాలయంలో మిగతా పనులు చేసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. అదే విధంగా గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా తెలియజేశారు. అలాగే కొత్తకోట రెవిన్యూ గ్రామం ఉన్న పేరును నార్సింపల్లి తాండ రెవెన్యూ గ్రామంగా ప్రభుత్వ శాఖ వెబ్సైట్ నందు అప్డేట్ చేయవలసిందిగా కోరారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు తమ నార్సింపల్లి తండాకు న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ చారిటబుల్ ట్రస్ట్ సుధాకర్ నాయక్ , నర్సింపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా సీఈవోకు సన్మానం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: భారత 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధుల్లో ఉత్తమ సేవలు అందజేసిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. అందులో భాగంగానే ఉత్తమ సీఈవోగా ప్రశంసా పత్రం అందుకున్న అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో సురేఖ రాణి ని ముదిగుబ్బ సింగల్ విండో సీఈఓ శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ వెంకట రమణమ్మ, వైకుంఠ వాస రెడ్డి, మౌలా తదితరులు పూల మాలలు వేసి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన ఎడిసి సి బ్యాంక్ చరిత్ర లో మొదటిసారి సీఈఓ కి ఉత్తమ సీఈఓ గా అవార్డు రావడం జరిగిందని, వీటితోపాటు అనంతపురం, సత్య సాయి రెండు జిల్లాల సీఈఓ గా సురేఖ రాణి ప్రశంసా పత్రాలు అందుకోవడం గర్వించు తగ్గ విషయం అన్నారు. పరేడ్ లో కేంద్ర సహకార బ్యాంకు తరపున శకటం పాల్గొనడం ఇదే ప్రథమం అని అన్నారు. బ్యాంకు అభివృద్ధికి సురేఖ రాణి ఎంతో కృషి చేస్తున్నారని వారు అన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన...

**– రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్తలకు బీమా పరిహారం అందించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**– జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి సమక్షంలో చెక్కులు అందజేత**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కార్యకర్తల కుటుంబాలకు జనసేన పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం కు చెందిన ఈరన్న, రాయదుర్గం కు చెందిన కళాధర్ లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న విషయాన్ని అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టి సి వరుణ్ రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం మంగళగిరిలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో టి సి వరుణ్, చిలకం మధుసూదన్ రెడ్డి ల సమక్షంలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు రూ 5 లక్షలు విలువచేసే ప్రమాద బీమా చెక్ లను అందజేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు ఎవరైనా పార్టీ కార్యకర్తలు మృతి చెబితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని ముందుచూపుతో జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా పరిహారం అందే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు.

# ప్రశంసా పత్రాన్ని అందుకున్న స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్



తనకల్లు, మేజర్ న్యూస్ : తనకల్లు నల్లచెరువు మండలాల స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ నాగరాజు కు గణ తంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ రత్న ల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందు కున్నారు. మండలా లలో శాంతిభద్రలో పరిరక్షించడంలో సిబ్బందితో కలిసి సమిష్టిగా పనిచేసే ప్రతిభ కనబరచడంతో అవార్డు దక్కింది. ఈ ప్రతిభా ప్రశంస పత్ర ము అందుకున్న సంద ర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# వైసీపీకి భారీ షాక్

- వైసీపీని వీడి బీజేపీలోకి చేరిన జమీర్, అనుచరులు
- బీజేపీలోకి చేరికలను ఎవరు ఆపలేరు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, నియోజవకర్గ ఇన్చార్జ్ హరీశ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీలోకి వచ్చే చేరికలను ఎవరు ఆపలేరని సత్యసాయిజిల్లా బీజేపీ అధ్యక్షుడు జీఎంశేఖర్, నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబులు పేర్కొన్నారు. పట్టణంలోని 10వ వార్డులో వైసీపీకి చెందిన క్రిష్ణాపురం జమీర్, ఆయన కుమారుడు షాహన్షా, అనుచరులు సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎంశేఖర్, నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ల సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువాలు వేసి సాదారణంగ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బీజేపీని నియోజక వర్గంలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా వైసీపీకి చెందిన కీలక నేత కృష్ణాపురం జమీర్ అహమ్మద్ను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. వైసీపీలో నిజాయితీగా ఉన్న వ్యక్తులను ధర్మవరం అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని ప్రతి నాయకుడిని బీజేపీలోకి చేర్చుకుంటామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో ఏ నాయకుడైనా ప్రజలను ఇబ్బంది పెట్టిఉంటే, అరాచకం చేసిఉంటే అటువంటి వారి తాటతీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబుళేశు, ముదిగుబ్బఎంపీపీ ఆదినారాయణయాదవ్, నాయకులు అంబటిసతీశ్, డోలారాజారెడ్డి, జింకా రామాంజనేయులు, శ్యామరావు,నబీరసూల్, భక్తవత్సలం పాల్గొన్నారు.

# ఆర్డీవోను అభినందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో అందించిన సేవలకు ఉత్తమ అధికారిగా అవార్డును గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్ నుంచి అవార్డు అందుకున్న అనంతపురము ఆర్డీవో కేశవ నాయుడును సోమవారం ఆయన కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కలసి పూలమొక్కను అందచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఆర్డీవో కేశవనాయుడు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఎస్సీ,ఎస్టీ ప్రజల భూసమస్యలు, ఇళ్లు, స్మశాన వాటికల సమస్యలు సత్వర పరిష్కరించేలా చొరవ చూపాలని ఆర్డీవోను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు



సీఎం నరసింహులు, రాముడు,దొడ్డప్ప, గుడిసె రామాంజి, సప్లయర్స్ శివ,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య అన్ స్టాపబుల్

– ఎన్టీ రామారావు విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్‌చేసి తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్** : స్వర్గీయ నందమూరి తారకరామారావు ముద్దుల తనయుడు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సాక్షాత్తు తెలుగు ప్రజల దేవుడు హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ కళల విభాగంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డును ప్రకటించిన సందర్భంగా చిలమత్తూరు మండలంలో టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి , డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ బాలయ్య అన్ స్టాపబుల్ పద్మభూషణ్ అవార్డ్ అందుకున్న మన నందమూరి బాలకృష్ణ కు అభినందనలు తెలియజేస్తూ అదేవిధంగా చరిత్ర సృష్టించాలన్న చరిత్ర తిరిగి రాయాలన్న అది బాలయ్యకే సాధ్యమని 50 ఇయర్స్ ఇన్ ఇండస్ట్రీ సినిమా సేవా కార్యక్రమాలు టెలివిజన్ షోస్ పాలిటిక్స్ ఎందులోనైనా నెంబర్ వన్ మన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హీరోలకి ఫ్యాన్స్ ఉంటారు కానీ మన బాలయ్యకు డై హార్డ్ ఫ్యాన్స్ ఉన్నారు. 1974లో తాతమ్మకలతో మొదలైన సినీ ప్రయాణం డాకు



మహారాజ్ వరకు కొనసాగుతూనే ఉందని అందరికీ ఏజ్ పెరుగుతుంది కానీ నందమూరి బాలయ్య కు క్రేజ్ పెరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నందీశప్ప, బాలాజీ, గంగాధర్, ముద్దన్న, పాపన్న, మల్లీ, మూర్తి, అశ్వతప్ప, శ్రీదేవి , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సొమ్ము రూ.4.49లక్షలు స్వాహాపై పోలీసులకు ఫిర్యాదు

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి తూట్రాళ్లపల్లి గ్రామానికి చెందిన డ్వాక్రా సభ్యురాళ్లు తమ సొమ్మును యానిమేటర్, సీసీలు స్వాహా చేశారని తెలుపుతూ పోలీసులకు, సంబంధిత అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. డ్వాక్రా మహిళలు తెలిపిన మేరకు వివరాలు లక్ష్మి, సరస్వతి, లలిత తదితర గ్రూపులకు సంబంధించి సభ్యురాళ్లు 2016 నందు రుణము బ్యాంకు నుండి తీసుకున్నట్లు, అయితే ఆపైకమును ప్రతినెల కంతుల వారీగా యానిమేటర్ సీసీలకు అందజేసినట్లు, బ్యాంకు నకు చెల్లించకుండా వారు చేతివాటం కనబరిచినట్లు ఐకెపి ఎపిఎం చంద్రశేఖరనకు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. తాము ప్రతిరోజు కూలీ నాలి పనులు చేసుకుంటూ ఒకవైపు తమ కుటుంబాలను పోషించుకుంటూ, మరోవైపు ప్రభుత్వము ఆర్థిక స్వావలంబన పేరుతో తమలాంటి నిరుపేద కుటుంబాలకు రుణాలను అందజేస్తున్నట్లు, అందులో భాగంగానే ఈ డ్వాక్రా రుణాలు తీసుకొని వాటిని తిరిగి చెల్లించినట్లు అయితే తమ దగ్గర తీసుకున్న పైకమును బ్యాంకు నాకు జమ చేయకుండా, అక్రమాలకు పాల్పడిన వారిని తప్పకుండా తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయవలసిందిగా వారు కోరారు. ఫిర్యాదులను స్వీకరించిన ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, పోలీస్ అధికారులు స్పందించనున్నట్లు వారు తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని భారతదేశ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలని అధినేత పవన్ కళ్యాణ్ సూచించారు.



# డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ రూ.1.50కోట్లతో నిర్మించిన డయాలసిస్ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తనిఖీచేశారు. అక్కడ వ్యాధిగ్రస్తులకుఅందుతున్న సేవలు, మందులు గురించి మెడికల్ సూపరింటెండెంట్ మాధవిని వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇప్పటిదాకా 21మంది రోగులు డయాలసిస్ కోసం నమోదు చేసుకున్నారని, వారిలో ప్రస్తుతం 16 మందికి డయాలసిస్ రెండు విడతలుగా జరుగుతుందని ఆమెకలెక్టర్ కు వివరించారు. అనంతరం అక్కడ రోగులతో కలెక్టర్ సేవల గురించి అడిగితెలుసుకున్నారు.డయాలసిస్ కేంద్రం ఏర్పాటుచేయకముందు ప్రవేటుఆస్పత్రికి వెళ్లితే రూ.3వేల దాకా ఖర్చు అయ్యేదని రోగులు కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమంలోడయాలసిస్ మెడికల్ ఆఫీసర్ అబిలాష్, సిబ్బంది పాల్గొన్నారు

**ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ టీఎస్ చేతన్**

ధర్మవరం మార్కెట్ యార్డ్ లో ఎన్నికల అనంతరం భద్రపరచిన ఈవీఎంలు, వీవీప్యాట్ల ను సోమవారం కలెక్టర్ టీఎస్చేతన్ పరిశీలించారు. ధర్మవరం ఆర్డీఓ మహేశ్, తహసీల్దార్ నటరాజ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఈవీఎంలు, వీవీప్యాట్లను పరిశీలించారు. గోదాము వద్ద పోలీసులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం ఈవీఎంలు, వీవీ ప్యాట్లు ఎన్ని ఉన్నాయో పొందుపరచిన రికార్డులను పరిశీలించారు.

## విద్యతోనే
# ఉజ్వల భవిష్యత్తు

**-పదిలో మంచి ఉత్తీర్ణత సాధించాలి**
**-పాఠశాల చైర్మన్ శంకరనారాయణ**





**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పాఠశాల చైర్మన్ శంకరనారాయణ సూచించారు. పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో ఆదివారం యశోద కాన్సెప్ట్ పాఠశాల 17వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాఠశాల చైర్మన్ శంకరనారాయణ. డైరెక్టర్లు పృథ్వీరాజ్, రవీంద్రలు హాజరైజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. అనం తరం వారు మాట్లాడుతూ....ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలు చక్కగా విని పరీక్షల్లో రాసి ఉత్తీర్ణత సాదించాలన్నారు. అనంతరం గత ఏడాది పదవ తరగతి పరీక్షలలో 10 గ్రేడ్ పాయింట్లు సాదించిన విద్యార్థులకు పాఠశాలచైర్మన్ శంకరనారాయణ, డైరెక్టరవీంద్ర, పృథ్వీరాజ్ ని అభినందించి జ్ఞాపికతోపాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శిం చిన భరత, కూచిపూడి నాట్యం లాంటి శాస్త్రీయనాట్యాలు సందేశాత్మకమైన దేశభక్తిని చాటుకున్నాయి. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపల్ అనూప్ కుటుంబసభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడండి

**-మిమ్మల్ని మీరు రక్షించుకోండి**



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చోళ సముద్రం టోల్ ప్లాజా దగ్గర లేపాక్షి మండల ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ద్విచక్ర వాహనాదారుల యజమానులు హెల్మెట్ ధరించనివారికి అవగాహన కార్యక్రమం కల్పించారు. హెల్మెట్ లేకపోవడం వల్లనే ప్రమాదాలు జరిగినప్పుడు అత్యధిక శాతం మరణం చెందుతున్నారని ఇటీవల పరిశోధనలలో నిర్ధారణ అవడం వలన, హెల్మెట్ తప్పనిసరిగా ధరించి తమ ప్రయాణాన్ని సుఖకరంగా ఉండేటట్లు చేసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు మీ ప్రాణాల్ని కాపాడుకోవచ్చని గౌరవ సుప్రీంకోర్టు మరియు హైకోర్టు ఆదేశాల మేరకు తప్పకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించనిదే ద్విచక్ర వాహనాలలో రోడ్డుపైకి రాకూడదని, వాహనాదారులకు అవగాహన కల్పించారు. రికార్డులు సరిగా లేని కొన్ని వాహనాల రికార్డులను పరిశీలించి అపరాధ రుసుము విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యం తగదు - బీజేపీ



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు స్థానిక ఎండీఓ రమణమూర్తికి వినతీ పత్రం అందజేశారు. గణతంత్ర దినోత్సవం రోజు ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ తప్పక చేయల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంటుందని అన్నారు. అయితే కార్యదర్శి అందర్ని మండల కేంద్రంలో పాల్గొనమనడం దేనికి సంకేతం అన్నారు. విదిగా అన్ని గ్రామ సచివాలయాలు (ప్రభుత్వ కార్యాలయాల) వద్ద జాతీయ జెండాను ఎగరవేయాలని ఇది సున్నితమైన అంశం అని అన్నారు. ఏదిఏమైన సంబంధిత అధికారుల తీరును జరిగిన నిర్లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీగా ఖండీస్తున్నామని అన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షుడు హరి, ప్రసాద్, లేపాక్షి బీజేపీ మండల అధ్యక్షులు ఎం నరసింహా మూర్తి, స్వాతి, రాజు, స్టేట్ ఎగ్జిగిటివ్ బి.హసీనా, నాగమణి పాల్గొన్నారు.

## స్థల వివాదంపై ఘర్షణ.. ఫిర్యాదు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయల చేరువు గ్రామం బొడ్రాయి సమీపము నందు ఇరువర్గాల వారు స్థల వివాదంపై ఘర్షణ పడటంతో చాకలి చిన్నోడు అనే వ్యక్తికి రక్త గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.రంగస్వామి తెలిపిన మేరకు వివరాలు తమ స్థలంలో అక్రమంగా నిర్మించిన గోడను తొలగించబోతే అడ్డుకున్నట్లు, గతంలో తహసిల్దారు కలెక్టర్కి ఫిర్యాదు చేసిన తమ సమస్య పరిష్కారం కానట్లు, అయితే సోమవారం తమ స్థలంలో నిర్మించిన గోడను తొలగిస్తూ ఉండగా అటువైపు వారు అడ్డుకున్నట్లు ప్రత్యక్ష శాక్షి తెలిపారు. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న రంగస్వామి సోదరుడు వెంకట రాముడు ఈ సందర్భంలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. స్థల వివాదంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రంగస్వామి తెలిపారు.

## బాధిత కుటుంబానికి చేయూత



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన నల్ల గుండ్ల శ్రీరాములు అనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీపద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీరాములు ఇంటికి వెళ్లి బార్య నల్లగుండ్ల సుజాతను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆర్థికసాయం అందించిన వారిలో ఆ సంఘం అద్యక్ష, ఉపా ధ్యక్షులు పుత్తారుద్రయ్య, జింకానాగభూషణం, నాయకు లు బాలకుళ్లాయప్ప, వడకలభాస్కర్, రెడ్డప్ప, గంగాధర్, బుదారపు శీన, ఊట్ల నరేంద్ర, లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, కాకి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ సీఆర్పీలకు సన్మానం



**చెన్నే కొత్తపల్లి, మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ నందు జన వరి 26 గణతంత్ర దినోత్స వం సందర్భంగా ఉత్తమ సీఆర్పీలు అవార్డు వచ్చినా వై పుష్పలత, డి. నరసింహులు ,మెసెంజర్ సోమశేఖర్ ను మండల విద్యాధికారులు, కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది సన్మానం పాల్గొన్నారు.

## పరమ పిత వెంకటరమణాచార్యుల సేవా కార్యక్రమాలు మరువలేనివి



**ధర్మవరం మేజర్ న్యూస్:** పేదలకు పరమపిత వెంకటరమణాచార్య చారిట బుల్ ట్రస్టు చేస్తున్న సేవలు మరువలేనివని ట్రాన్స్కో ఏఈ కొండారెడ్డి తెలి పారు. స్థానిక సిద్దయ్యగుట్టలోని పర మపిత వెంకటరమణాచార్య గురువు ఛారి టబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం 13వ ఆరాధనోత్సవాల సంధర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏఈతోపాటు పరమిత పీఠాధిపతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీయోగి ముక్తేశ్వరీ మాతాజీ చేతులమీదుగా ప్రారంబించారు. ఏఈ మాట్లాడుతూ... ట్రస్టు ఆధ్వర్యంలో 12ఏళ్ల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్టు వైస్చర్మన్ అశోక్కుమార్, కార్యదర్శి రామాంజ నేయచారి. ఉపకార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి నాగభూషణ, శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## వంకలో పడి వ్యక్తి మృతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పశువులు మేపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి నీటి వంకలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని వెంకటరమణ పల్లి గ్రామానికి చెందిన వడ్డీ గంగాధరప్ప 54 అను వ్యక్తి పశువులు మేపడానికి ఉదయం కొండ ప్రాంతంలోకి వెళ్లాడు. అయితే సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా నీటి వంకలో మృతదేహం కనిపించింది. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై శ్రీనివాసులు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుమారుడు రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య రంగమ్మ కుమారుడు ఉన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర ఐఎన్డి జీనియస్ కో కన్వీనర్గా గోపిచంద్ నరసింహ్ ఎంపిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ గ్రౌండ్లో జనవరి 24, 25, 26 తేదీల్లో జరిగిన 43వ ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సులో, బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీ, గోరెంట్ల, శ్రీ సత్య సాయి జిల్లాలో బీటెక్ (సీఎస్ఈ-ఏఐ) ఫైనల్ ఇయర్ విద్యార్థి గోపిచంద్ నరసింహ్ను ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఐఎన్డి జీనియస్ కో కన్వీనర్గా ఎంపిక చేసి, అధికారికంగా ప్రకటించింది. ఐఎన్డి జీనియస్ ప్రధానంగా ప్రైవేట్ యూనివర్శిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి మరియు వారి అభివృద్ధి కోసం పనిచేస్తుంది. ఈ నియామకంతో, గోపిచంద్ విద్యార్థుల సంక్షేమం, విద్యా అవకాశాలు, మరియు ఉపాధి అవకాశాలపై మరింతగా కృషి చేయనున్నారు. ఈ సందర్భంగా గోపిచంద్, "విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం, వారి అభ్యున్నతికి సహాయపడడం నా ముఖ్య లక్ష్యం. నాకు ఈ బాధ్యత కల్పించిన ఏబీవీపీ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ సదస్సులో విద్యార్థుల సమస్యలు, స్వదేశీ హక్కులు, ప్రైవేట్ యూనివర్శిటీల భవిష్యత్పై ముఖ్య చర్చలు జరిగాయి.

# ఉత్తమ సేవా పురస్కారం మరింత బాధ్యత పెంచింది -వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండలంలో రైతాంగానికి ఉత్తమ సేవలు అందించడాన్ని పై జిల్లా ఉన్నతాధికారులు గుర్తించి ఉత్తమ సేవా అవార్డుకు మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఎంపిక చేయడం జరిగింది. భారత 76వ గణ తంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. సందర్భంగా సోమవారం వ్యవసాయ అధికారి మీడియాతో మాట్లాడుతూ మండలంలో రైతాంగానికి అందుబాటులో ఉంటూ వ్యవసాయ పరమైన సలహాలు సూచనలు ఇస్తూ.. పంట మార్పిడిలు చేసి పంటల సాగుకు ప్రోత్సహిస్తూ రైతులను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం ఆనందంగా ఉందని, అవార్డు మరింత బాధ్యత తనపై పెంచిందని తెలియ జేశారు. ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న లోకేశ్వర్ రెడ్డి కి మండల వ్యాప్తంగా ఉన్న రైతులతో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.

# అక్కదేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దాది రెడ్డిపల్లి గ్రామ సమీపంలోని సోమావతి నదిపై కలిసిన ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు , అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ పూజారి తెలిపారు.

# గుర్తుతెలియని శిశువు మృతదేహం లభ్యం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం గ్రామంలోని రామాలయం సమీపంలో బుక్కపట్నం చెరువు నుంచి వచ్చే నీటి కాలంలో సోమవారం ఒక చనిపోయిన శిశువు మృతదేహం గుర్తించినట్లు బుక్కపట్నం ఎస్ఐ కృష్ణమూర్తి తెలియజేశారు వివరాల మేరకు శిశువు మృతదేహం గుర్తుతెలియని మహిళ కు గర్భస్రావం జరగడం వలన కాలువలో పడి వేసినట్లుగా తెలుస్తున్నది, ఈ విషయంపై ఐసీడీఎస్ వారికి సమాచారం ఇచ్చామని, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుక్కపట్నం పోలీస్ స్టేషన్ నందుకేసు నమోదు చేశారు. మృతదేహమును పోస్టుమార్టం నిమిత్తము పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది. ఎస్సై కృష్ణమూర్తి తెలియజేశారు.

# మంచి మనసు చాటుకున్న టిడిపి నేత దండు

## – దర్గా ఉరుసులో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి విరాళం

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలో నిర్వహించే హజరత్ సయ్యద్ సలాద్ మసూద్ ఘాజి ఉరుసు సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి టిడిపి నేత తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. శింగనమలలో మూడు రోజుల పాటు శ్రీ మసూద్ స్వామి ఉరుసు మహోత్సవం జరుగుతుంది. ఉరుసుకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్గా తరుపున అన్నదానం నిర్వహించాలని దర్గా ముజావర్ అబ్దుల్ కి దండు శ్రీనివాసులు 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ ఉరుసు కార్యక్రమంను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరు పాల్గొని మసూద్ స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుర్రం లక్ష్మీనారాయణ, దాసరి గంగాధర్, కుల్లాయప్ప, డైరెక్టర్ ఆదినారాయణ, బండి పరుశురాం, బండి పరుశురాం, బెస్త నారాయణస్వామి, చిన్న ఆంజనేయులు, కాయల సురేష్ యాదవ్, బెస్త అమరనాథ్, రాజబాబు, చిన్న పెద్దన్న, రంగస్వామి, రమేష్ చెన్నయ్య, దండు ప్రకాష్, నారాయణస్వామి, పుల్లయ్య, ముని, శివమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి : సిఐ

**అగలి మేజర్ న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మడకశిర సిఐ రాజకుమార్ పేర్కొన్నారు. ఆగలి పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా ఆయన తని కి చేశారు, ఈ సందర్భంగా పెండింగ్ కేసుల వివరాలపై ఆయన ఆరా తీశారు. మండలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వాటిపైన ప్రత్యేకంగా మండల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు . అక్రమ ఇసుక రవాణా, గ్యాంబ్లింగు, మట్కా, గుట్కా, కర్ణాటక మద్యం విక్రయాలు తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. అనంతరంస్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. మండలంలో హను మనపల్లి,నర్సంభూది గ్రామాలలో గ్రామ దేవతల దేవర జాతరలు జరుగుతున్నాయని ఆ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై వీరేశ్ కు సూచించారు. గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన అటువంటి వారిపై ముందస్తుగా నే గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రమైన అగళి లో రాత్రి గస్తీ తిరగాలని శాంతిభద్రతలకు



ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా మట్కా పేకాట కర్ణాటక మద్యం విక్రయాలు ఇసుక అక్రమ రవాణా చోరీలు గుప్తనిధి త్రవ్వకాలు తదితర వాటిపై ఎవరైనా పాల్పడుతుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజ్ కుమార్,ఎస్ఐ వీరేష్,ఏ ఎస్ ఐ శ్రీరాములు బషీర్ కానిస్టేబుల్ శివన్న, నాగరాజు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డుకు ఎంపికపై హర్షం

నల్లమాడ, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్, సినీ హీరో నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుకు ఎంపిక చేయడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్వాతి క్లినిక్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నట వారసుడు బాలకృష్ణ ఎన్నో సినిమాల్లో నటించి నటసింహం అనే బిరుదు సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే గా ఆయన అందిస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు. మరోవైపు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ ఉంటూ ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు.



సమావేశంలో నాయకులు కేశవరెడ్డి, హిందూపురం పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షులు అబ్బాస్ ఖాన్, పాపారాయుడు, డ్రైవర్ ఎస్ అంజిబాబు, మేడాపురం నరసింహులు, పల్లపు ప్రసాద్, రామచంద్ర, అగ్గి రాముడు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఉలవకట్టి, మామిడి తోటకు నిప్పు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నల్లసింగయ్యగారి పల్లి ప్రధాన రహదారి సమీపంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కనుముక్కల లక్ష్మన్న తన వ్యవసాయ పొలంలో ఉన్న పరికరాలకు ఉలవ కట్టికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో సుమారు 50,000 రూపాయలు ఆస్తి నష్టం సంభవించినట్లు పోలీసులు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తనపై కక్ష పూరితంగానే పలు మార్లు తన వ్యవ సాయ తోటలో చోరీలకు పాల్పడి ఎలక్ట్రి కల్ బోరు సంబంధించిన డ్రిప్పు పైపులు తోపాటు అగ్నికి ఆహుతి ఇవ్వడం జరిగిందని, గతంలో బోరు బావి కింద ఇతర సామాగ్రిని తస్కరించినట్లు ఆయన తెలిపారు. తన వ్యవసాయ పొలంలో సాగు చేసి ఉలవ పంటను తీసివేసి ఒకచోట ఎండడానికి ఉంచ డంతో వాటికి సైతం నిప్పు పెట్టి వెళ్లారని బాధిత రిటైర్డ్ ప్రధానోపాధ్యా యుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# అనంత బాలోత్సవానికి ఉపాధ్యాయ నాయకుడు విరాళం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంత బాలోత్సవం పిల్లల పండుగ ఫిబ్రవరి 14, 15, 16వ తేదీల్లో ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్టీయూ సంఘ నాయకులు రమణారెడ్డి రూ. 10,116 లను అనంత బారోత్సవ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సావిత్రి, కమిటీ సభ్యులు ఎస్ వి వి రమణయ్య లకు అందజేశారు. కార్యక్రమంలో చంద్రిక రామాంజనేయ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో ఆదర్శనీయుణ్ని చేసేది చదువే

## – సర్పంచ్ పరేసే నాగార్జున




బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: సమాజం లో ఎంతోమందిని ఆదర్శనీయులుగా చేసేది చదివే అని వడియం పేట సర్పంచ్ పరిసే నాగర్జున పేర్కొన్నారు. మండల పరిధిలోని వడియం పేట గ్రామంలో ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు 3 కంప్యూటర్లు, ప్రింటర్, 20 కుర్చీలు,5 సీలింగ్ ఫ్యాన్స్ ని బ్యాంకు మేనేజర్లు అభినందన్,మహేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ పరిసే నాగార్జున చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నగేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రవళి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 14గొర్రెలు మృతి

మడకశిర,మేజర్ న్యూస్ :మండల పరిధిలోని తురకవాండ్లపల్లి గ్రామం లో సోమవారం 14 గొర్రెలను అదేవిధంగా ఒక మేక పై వీధి కుక్క లు దాడి చేయడంతో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల మృతితో కాపరి ఈరప్ప ఆవేదన వ్యక్తం చేశారు.. గొర్రెలను పెంచి విక్రయించయడం ద్వారా తన కుటుంబం ఆధారపడిఉందని కాపరి ఈరప్ప తెలిపారు. గొర్రెల మృతితో తనకు దాదాపు 60వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, కూటమి ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# రహదారి భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలు అరికడదాం

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు – జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు–2025 పురస్కరించుకుని భారీ ర్యాలీ...**

**– పోలీసులు, ఆర్టీఏ విభాగాలు సంయుక్త నిర్వహణ... జాయింట్ కలెక్టర్, డిటిసి లతో కలసి ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ**





**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** రహదారి భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలు అరికడదామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు–2025 పురస్కరించుకుని సోమవారం అనంపురం నగరంలో భారీ ర్యాలీ జరిగింది. జిల్లా పోలీసు శాఖ, ఆర్టీఏ విభాగాలు సంయుక్త నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ , అనంతపురం డిటిసి వీరరాజులతో కలసి జిల్లా ఎస్పీ ర్యాలీని స్థానిక కే.ఎస్.ఆర్ కళాశాల వద్ద ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రోడ్డు భద్రతపై అవగాహన చేస్తూ ప్రసంగించారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు–2025 లను జిల్లాలో ఈనెల 16 నుండీ ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ నెల వ్యవధిలో రోడ్డు ప్రమాదాలు– అనర్థాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నామన్నారు. ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలు నివారించడమే లక్ష్యమన్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ లో సంబంధిత విభాగాలు అన్నీ కలిసి మళ్లీ సందర్శించి లోపాలు సర్దుబాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. ముఖ్యంగా యువత మేల్కోవాలన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదని, ఎట్టి పరిస్థితులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని సూచించారు. వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో కుడివైపు నుండి చూసుకొని క్రాస్ చేయాలని తెలిపారు. వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్లను, చిన్నపిల్లలను ఎక్కించుకోరాదని తెలిపారు. రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడప రాదని, కార్ డ్రైవింగ్ చేసే సమయంలో సీటు బెల్టు తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. అనంతరం... జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ప్రతి నెల అన్ని శాఖల ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ మాసోత్సవాలలో కూడా రోడ్డు సేఫ్టీ కోసం ప్రత్యేక చర్యలతో పాటు ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం...ఈ ర్యాలీ కే.ఎస్.ఆర్ కళాశాల నుండీ క్లాక్ టవర్ వరకు కొనసాగింది. రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించాలని నినాదాలు చేశారు. క్లాక్ టవర్ దగ్గర మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నియమాలు పాటించి ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో భారీ ఎత్తున పోలీసులు, ఆర్టీఏ సిబ్బందితో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## సైన్స్ సిటీ బాధిత రైతులను ఆదుకోవాలి

**– పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



అమడగూరు, మేజర్ న్యూస్ : అమడగూరు మండలం లో సైన్స్ సిటీ పేరు తో ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వం గతంలో రైతుల వద్ద నుంచి దాదాపు 1000 ఎకరాల పైన భూసేకరణ చేపట్టి రైతులకు పరిహారం అందిస్తామని చెప్పి కొంత మంది రైతులకు మాత్రమే అరకొరగా పరిహారం అందించే చేతులు , దులుపుకోవడం జరిగింది. అయితే రైతులకు ఎలాంటి పరిహారం అందించకుండానే అందించి నట్లుగా చూపించి రైతుల భూములను (సైన్స్ సిటీ) పరిశ్రమల పేరుతో ఏపీఐఐసీ సమస్త పేరు రెవెన్యూ రికార్డుల్లో ఉండడం రైతులను మోసం చేసినట్లేనని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. రైతులు కొన్ని ఏళ్లుగా పంటల సాగు చేసుకుంటూ జీవనం సాగించే వారిని దాంతో రైతు కుటుంబాలు తమ కుటుంబాలను పోషించుకునే వారన్నారు. అయితే సైన్ సిటీ పేరుతో భూములు సేకరించి పరిహారం అందిస్తామని చెప్పిన ఏపీఐఐసి సమస్త రైతులకు ఎలాంటి పరిహారం అందించకుండానే పేద రైతులు భూములను లాక్కొని రికార్డులలో కూడా అర్హులైన రైతులు భూముల ను రికార్డులు తొలగించి ఏపీఐఐసీ పేరుతో ఆన్లైన్లో ఉండడం ఎంతో బాధాకరమన్నారు. రైతులు తమ భూములను వివిధ బ్యాంకులలో రుణాలు పొంది ప్రతి ఏటా పంట రుణాలను రెన్యూవల్ చేసుకుని పంట నష్టపరిహారం, పంటల బీమా పొంది రైతులు తమ కుటుంబాలను పోషించుకునే వారన్నారు. అయితే రైతుల భూములను గత ఆరు నెల క్రితం ఏపీఐఐసీ సంస్థ పేరుతో రైతులు భూములు ఉండడంతో బాధిత రైతులు వివిధ బ్యాంకులలో తీసుకున్న రుణాలను పంట రుణాలను రెన్యువల్ చేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సైన్ సిటీ బాధిత రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎస్ఐగా పదోన్నతి పొందిన నాగేష్‌కు సన్మానం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల జనసేన అధ్యక్షులు తోట ఓబులేసు అనంతపురం నగరంనకు చెందిన పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న నాగేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వృత్తినే దైవంగా భావించి విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది,ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందిన ఆత్మీయుడు నాగేష్ కు ఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఫ్లవర్ బొకే అందించి శాలువాతో సత్కరించినట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట ఓబులేసు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మద్దిలేటి రెడ్డి,యువ నాయకులు తోట రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండి

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 80 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## వీరగాథ వ్యాసరచన పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానం

**– అవార్డు అందుకున్న విద్యార్థి మహాదేశ్ నాయక్.**



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మహాదేశనాయక్ వీర గాధ 4.0. డ్రాయింగ్ వ్యాసరచన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్యసాయి జిల్లాలోనే ప్రథమ బహుమతిని అందుకున్నట్లు ఉపాధ్యాయుడు షబ్బీర్,బీసీ హాస్టల్ వార్డెన్ సికిందర్ భాషలు తెలిపారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి తో పాటు అవార్డును ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. విద్యార్థి బీసీ బాలుర అగళి హాస్టల్లో చదువుకుంటున్నాడు. జిల్లాలోని ప్రథమ బహుమతి అవార్డు రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరదరాజులు,వార్డెన్ సికిందర్ భాష,ఉపాధ్యాయుడు షబ్బీర్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.



## పిటీషన్లపై వాస్తవాలు విచారించి చట్ట పరిధిలో న్యాయం చేయండి : ఎస్పీ

**– జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 67 పిటీషన్లు**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్ల పై వాస్తవాలను విచారించి చట్టపరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 67పిటీషన్లు వచ్చాయి. వృద్ధులు వికలాంగులు నడవలేని వారి వద్దకు ఎస్పీ స్వయంగా వెళ్లి అర్జీలను పరిశీలించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, తెదేపా, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..



**మడకశిర, మేజర్ న్యూస్** : వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడును సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆనంతరం మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అదేవిధంగా చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, నియోజకవర్గ సమస్య లను సీఎం చంద్రబాబు నాయుడికి వారు వివరించారు.

# నారాయణ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించాలి

-ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎ, పిఎస్‌యు ఆధ్వర్యంలో నిరసన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడితత్వాన్ని ప్రదర్శిస్తూ విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని తీవ్రమైన వేధింపులు గురిచేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు ఎస్ఎం హరూన్ రషీద్, ఎఐఎస్ఎ నియోజవర్గ కన్వీనర్ భీమేష్ మండిపడ్డారు. సోమవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో నారాయణ యాజమాన్యాల తీరును నిరసిస్తూ విద్యార్థి సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పరీక్షలు దగ్గర వస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ నారాయణ కళాశాలలో విద్యార్థులను ఫీజులు చెల్లించాలని తీవ్రమైన వేధింపులకి గురిచేస్తున్నారని అన్నారు. గురువారం అనంతపురం నారాయణ కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని నిలబెట్టడంతో విద్యార్థి మనస్తాపానికి గురయ్యి అక్కడికక్కడే మూడవ అంతస్తు నుండి దూకి మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కార్పొరేటు విద్యాసంస్థలను విచ్చలవిడి దోపిడీని అదుపుచేయడంలో విఫలం అయిందని అన్నారు. విద్యాశాఖ మంత్రి ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్నారని వాపోయారు. ఎన్నికలు ముందు పవన్ కళ్యాణ్ కార్పొరేటు విద్యా సంస్థల్లో విద్యార్థులు చనిపోతున్నారని మాట్లాడిన విషయాన్నీ గుర్తుచేశారు. అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన మాటలు గుర్తు చేసుకోవాలని కోరారు. ఇంటర్ బోర్డు పూర్తిగా కార్పొరేటు కళాశాలకు అమ్ముడుబోయిందని ఇప్పటి వరకూ ఈ సంఘటనలపై ఎందుకు ఇంటర్ బోర్డు కమీషనర్ మౌనం ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే విద్యా శాఖ, ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ ఘటనకు కారకులైన నారాయణ కళాశాలల క్యాంపస్ లను సీజ్ చేసీ, యాజమాన్యంపై క్రిమినల్ కేసు బానాయించాలని వారు డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థికి న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులపైన ఎటువంటి ఫీజుల విషయంలో ఎటువంటి ఒత్తిడి లేకుండ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉరవకొండ మండల నాయకులు రాజేష్, మనోజ్, అనిల్, ఏఐఎస్ఎ మండల అధ్యక్షులు ఎర్రి స్వామి, వంశీ, శివ, సాయి పి ఎస్ యు మండల అధ్యక్షుడు సాయి కిరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పిఎస్
# ఆధ్వర్యంలో సంబరాలు

మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం
వికలాంగుల హక్కుల పోరాట సమితి,
రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాదిగ జాతి అస్తిత్వం ఆత్మగౌరవం కోసం విద్యా, ఉద్యోగ రంగాల్లో మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయంపై 30 ఏళ్ల పాటు ఎక్కడ రాజీ పడకుండ, అధైర్య పడకుండా పాలక వర్గాలు ప్రభుత్వాల ఉద్యమాన్ని అనిసి వేయాలని ఎన్నో కుట్రలకు తంత్రాలు చేసినప్పటికీ, సుదీర్ఘకాలంగా అలుపెరగని పోరాట ఉద్యమాలు నడిపి మాదిగ జాతిని విజయతీరాలకు చేర్చిన ఏకైక నాయకుడుగా అభివర్ణించారు. మనభారతదేశ చరిత్రలో మంద కృష్ణమాదిగ సమాజంలో అణగారిన వర్గాల ప్రజల కోసం మానవత్వ ఉద్యమాలు చేపట్టి చరిత్ర సృష్టించిన మంద కృష్ణ మాదిగదే అని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అన్నారు. గుండె జబ్బు పిల్లల కోసం ఉద్యమం నడిపి ఆరోగ్యశ్రీ పథకం సాధించారు. దివ్యాంగుల పెన్షన్ కోసం హైదరాబాదులో లక్షలాది మందితో పోరాటం చేసి విజయం సాధించారు. వృద్ధులు వితంతువుల పెన్షన్, పెంపుదల కోసం హైదరాబాదులో లక్షలాది మంది వికలాంగులు ప్రజలతో పోరాటం చేసి పెన్షన్ సాధించారు. తెల్ల రేషన్ కార్డుదారులకు కోట పెంపు కోసం ఉద్యమం నడిపి విజయం సాధించారు. ప్రస్తుత సమాజానికి, పేద వర్గాల ప్రజల కష్టాలను గుర్తించి నిజాయితీగ పోరాడే యుద్ధ వీరులు మందకృష్ణ మాదిగ జీవిత చరిత్రను ఆదర్శంగ తీసుకొని ఎలాంటి వివక్షతలు లేని నవ సమాజ నిర్మాణానికి పోరాడే యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాలఈశ్వరయ్య, వీహెచ్పీఎస్ మహిళ నాయకురాలు లక్ష్మీదేవి, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, కార్యదర్శి బోయ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రాజకీయ ఉనికిపై చెరగని ముద్ర యువగళం

చారిత్రాత్మక యువగలం పాదయాత్ర మొదలై నేటికు రెండేళ్లు
తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

**కూడేరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగలం పేరిట రాష్ట్ర మంత్రి పాదయాత్ర చేపట్టడం జరిగిందని, నేటికీ అనగా 2025 సంవత్సరము జనవరి 27నాటికి యువగలం పేరిట చేసి రెండు సంవత్సరాలు శుభ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నందు యువగలం పాదయాత్రలో ఉరవకొండ నియోజకవర్గం ఆనాటి ఎమ్మెల్యే ఈనాటి రాష్ట్ర వాణిజ్య పన్నుల, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో కూడేరు మండలంలోని, లేప్రోసి సెంటర్, గోటుకూరు, బ్రాహ్మణపల్లి, కమ్మూరు, అరవకూరు, గ్రామాల మీదుగా జాతీయ రహదారి వెంట యువగలం పాదయాత్ర చేపట్టడం జరిగిందని, యువగలం పాదయాత్రలో ఉరవకొండ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు వేల సంఖ్యలో యువగలం బహిరంగ సభకు తరలి రావడం పయ్యావుల కేశవ్ అఖండ మెజార్టీతో గెలవడం, రాష్ట్రంలో క్యాబినెట్ మంత్రిగా ఉరవకొండ పులిబిడ్డ కేశవ్ కి దక్కడం, మా యువ నేత నారా లోకేష్ చేసిన పాదయాత్రని మరువలేమని ఆయన కొనియాడారు. అంతేకాదు కూడేరు మండలం హెడ్ క్వార్టర్ నందు ఆ రాత్రి ఉండి నిద్రపోవడం ఉదయం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ల వారిని ప్రత్యేక పూజలు పాల్గొని దర్శించుకోవడం, అరవకూరు, కమ్మూరు, గార్లదిన్నె మండలం కోటంక గ్రామంమీదుగా గార్లదిన్నె మండలంలోకి యువ గళం పాదయాత్ర, ప్రవేశించడం, ఆ పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేల సంఖ్యలో నారా లోకేష్ వెంట పాదయాత్ర చేయడం జరిగిందని ఆయన గతాన్ని విలేకరులతో గుర్తు చేశారు.



## పంచాయతీరాజ్ ఏఈని
# సన్మానించిన సర్పంచులు, తెదేపా నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని పంచాయ తీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న రమణయ్యను సోమవారం మండల ఎంపీడీవో కార్యాలయం నందు స్థానిక సర్పంచ్ మీనుగా లలితమ్మ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూడేరు మండల వ్యాప్తంగా పంచాయతీరాజ్ ఇంజనీరుగా అతి తక్కువ కాలములోనే ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో సిసి రోడ్లు మరియు బీటీ రోడ్లు వేగవంతముగా పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సమయంలో పనులను వేగవంతంగా చేయడం వర్షించుదగ్గ విషయమని, ఇలా కష్టపడి పనిచేసే ప్రతి ప్రభుత్వ అధికారికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉత్తమ సేవా అవార్డులు అందుకుంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచ్ లలితమ్మ, ఆర్ జయ ప్రకాష్ గౌడ్, బాటా వెంకటేశులు, నారాయణస్వామి, బొమ్మయ్య, శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, ఎడమల ధనుంజయ, అంకె భీమన్న, గంటముక్కల రమేష్, సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య, కూడేరు ఫీల్డ్ అసిస్టెంట్ కదిరెప్ప గారి ఓంకార్, కాంట్రాక్టర్ రామచంద్రాపురం వెంకటప్ప, తెలుగుదేశం మహిళా నాయకురాలు ముద్దలాపురం శకుంతలమ్మ, ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు, నారాయణపురం సర్పంచ్ హనుమంత్ రెడ్డి, జల్లిపల్లి మాజీ సర్పంచ్ కురుబ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ క్రాంతి చారిటబుల్
# ట్రస్ట్‌కు గణతంత్ర దినోత్సవ పురస్కారం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ గత మూడున్నర సంవత్సరాలుగా విలువలబడులు, పర్యావరణ పరిరక్షణ, స్వయం ఉపాధి శిక్షణ లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ కే (సమాజ క్రాంతి చారిటబుల్) ట్రస్ట్ నిర్వహిస్తున్నా సేవలకు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రకృతి ప్రేమికులు, సామాజికవేత్త, గాయకుడు ఎస్కే లెనిన్ బాబు జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా అనంత పురస్కారం అందుకున్నారు.

# ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయతీ సర్వేనెం. 194లో గుడిసెలు వేసుకున్న పలువురు నిరుపేదలు తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సోమవారం అనంతపురం రూరల్ మండల తహసిల్దార్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో డిప్యూటీ తహసిల్దార్ కు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర శివారు ప్రాంతంలోని వివిధ కాలనీలో చెందిన ప్రజలు అద్దె పిల్లల్లో బాడుగులు కట్టలేక ఉప్పరపల్లిలో దాదాపు 150 మంది గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని, అయితే కొందరు పట్టాలి ఇప్పిస్తామని చెప్పి తమతో వేల రూపాయలు డబ్బులు వసూలు చేసి, నకిలీ పట్టాలు ఇచ్చి మోసం చేశారని, దీంతో కూలి పనులు చేసి తాము సంపాదించుకున్న డబ్బు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ప్రస్తుతం తాము వేసుకున్న గుడిసెల్లోనైనా, లేదా మరొక చోటైన మాకు ఇళ్ల స్థలాలు చూపించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పోలవీర, గుడిసెలు వేసుకున్న పేదలు సునీత, పెద్దన్న, హనుమంతు, రాజేశ్వరి, అనిత, నాగవేణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఎంపికపై హర్షం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం అందించే అత్యున్నత పురస్కారాల్లో పద్మశ్రీ అవార్డు కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను భారత ప్రభుత్వం ఎంపిక చేయడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లక్ష్మన్న, గెరివి అంజనప్ప, భావన్న, కత్తి ఆనంద్ లు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతి ఉద్యమాన్ని ఇప్పుడు దశాబ్దాల పాటు నిర్విరామంగా కొనసాగిస్తూ సమాజంలో ఉన్న సమస్యలను సైతం తన భుజస్కందాలపై వేసుకొని మందకృష్ణ మాదిగ చేశారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత పురస్కారానికి మందకృష్ణ మాదిగను ఎంపిక చేయడంపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చౌడంపల్లి రామాంజనేయులు, రమణప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, ఎర్రగడ్డ నరసింహ, తలారి శ్రీరాములు, సున్నంపల్లి రమణప్ప పాల్గొన్నారు.

## మా ఇంటికి దారి చూపండి మహాప్రభూ!!

### – ఎమ్మార్వోకి విన్నవించుకున్న కుటుంబ సభ్యులు



**కొత్తచెరువు మేజర్ న్యూస్ :** కొత్తచెరువు మండలం బండ్లపల్లి గ్రామపంచాయతీ యర్రపల్లి గ్రామం నందు నివాసముంటున్న డి కాసిం ఓబులేష్ సర్వే నెంబర్ 421 లో గత 20 సం,, ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నాము. మా ఇంటికి పోవడానికి దారికూడా ఉంది. కానీ మా ఇంటి పక్కన ఉన్న వడ్డీ శివయ్య , కృష్ణ రెడ్డి అనే ఇద్దరు మా ఇంటికి పోయే దారికి అడ్డంగా నల్ల బండలు నాటారు , పెద్ద పెద్ద రాళ్లు దారికి అడ్డంగా వేసి మా ఇంటికి వెళ్ళడానికి దారి లేకుండా చేసారు. చాలా సార్లు తహసీల్దార్ కి అర్జీ రూపం లో విన్నవించుకున్న తహసీల్దార్ ఎండాస్మెంట్ ఇచ్చి సర్వేయర్ గ్రామ పెద్దల సమక్షంలో కొలతలు వేసి దారి చూపించారు. కానీ మరుసటి రోజు మళ్ళీ బండలు రాళ్లు అడ్డం వేసి మా ఇంటి వెళ్ళడానికి దారి లేకుండా చేశారు అందుకే కుటుంబ సమేతంగా తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్నాము

## వినాయక చిరు పూల వ్యాపారస్తుల సంఘం సమావేశం

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి పవిత్ర ఆధ్వర్యంలో సోమవారం వినాయక పూలు వ్యాపారస్తులు తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కనిశెట్టి వినోద్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమం లో కనిశెట్టి వినోద్ కుమార్ మాట్లాడుతూ, మడకశిరలో చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్న హోల్సేల్ వ్యాపారస్తులను మార్కెట్ యార్డ్ కు మార్చాలని కోరారు. తక్కువ వడ్డీతో ప్రభుత్వం చిరు వ్యాపారాలకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. చిరు వ్యాపారస్తులకు ఏఐటియుసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు సురేష్, వినాయక చిరు వ్యాపారుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



# కూటమి పాలనలో దాడులు,కబ్జాలు నిత్యకృత్యం

### – కూటమి నేతల అరాచకాలపై పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోరా?
### – మేయర్ మహమ్మద్ వసీం సలీం, వైసీపీ నేతలు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలో కూటమి 8 నెలల పాలనలో దాడులు,కబ్జాలు నిత్యకృత్యమయ్యాయని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం నగర మేయర్ మహమ్మద్ వసీం నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్,నగర విభాగం అధ్యక్షులు మన్సూర్ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రాష్టంలో 8 నెలల కూటమి పాలనలో గతంలో ఎన్నడూ లేని రీతిలో దాడులు,కక్షలు,కక్ష సాధింపు చర్యలు ఎక్కువ అయ్యాయన్నారు. 5 ఏళ్ల వైసీపీ పాలనలో నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో నగరంలో శాంతియుత పాలన ప్రశాంతత నెలకొని ఉండేదన్నారు. జిల్లా కేంద్రం కావడంతో ప్రశాంతంగా ఉండటంతో అనేక ప్రాంతాల నుండి అనేక వర్గాల ప్రజలు ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారన్నారు. 8నెలల కూటమి పాలనలో నగరానికి ఉన్న మంచి పేరు పోగొడుతున్నారని విమర్శించారు. నగర ప్రజలు మంచి చేస్తారని టీడీపీని గెలిపించారని,హామీలు అమలు చేయకుండా సెటిల్ మెంట్లు,కబ్జాలు, దౌ ర్జన్యాలు పెరిగాయని,నగరంలో ఎక్కడా చూసినా కూటమి నేతలునగరాన్ని భ్రష్టు పట్టించారనే చర్చ జరుగుతోందన్నారు. ఇన్ని దౌర్జన్యాలు, కబ్జాలు,సెటిల్ మెంట్లు జరుగుతున్నా పోలీసులు ఏమి చేస్తున్నారని,ఉన్నతాధికారులు ఉన్నా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. నగరంలో నాసిర్ అనే వ్యక్తిపై టీడీపీ నాయకులు రాయల్ మధు దాడి చేసి దూషణలకు పాల్పడటం, కానిస్టేబుల్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పై దాడి చేయడం,పోలీస్ స్టేషన్ లో న్యాయవాది మృతి చెందడం,యువకుడిపై ట్రాఫిక్ పోలీస్ చితకబాడటం, ఎమ్మెల్యే అనుచరులు దౌర్జన్యాలు,చికెన్ సెంటర్ నిర్వహకులతో వసూళ్లు,చౌక ధాన్యపు బియ్యం కొనుగోలు దారులను కమిషన్ లు అడగటం,బెల్టుషాపులు ఏర్పాటు చేయడం, ఎక్జిబిషన్ నిర్వాహకులను డబ్బులు డిమాండ్ చేయడం కాంట్రాక్టర్లు పనులు చేస్తే కమిషన్లు అడగటం ,ఇళ్ళు కట్టే వారితో వసూళ్లు నిత్యం ఏదో ఒక వీడియో సోషల్ మీడియా లో వైరల్, పతాక శీర్షికలలో కథనాలు వస్తున్నా ఉన్నతాధికారులు ఉదాసీనంగా ఉండటం సమంజసం కాదన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలుగా ప్రజల పక్షాన తాము వీటిపై ప్రశ్నిస్తామని, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బాధ్యతగా వ్యవహరించి ఆగడాలు చేస్తున్న వారి అనుచరులను కట్టడి చేయాలని ఆయన సూచించారు. నగరాధ్యకులు చింతా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమకు మేలు చేస్తారని కూటమిని గెలిపించారని మేలు చేయక పోగా ప్రతి రోజు ఒక దాడి,ఒక దౌర్జన్యం, ఒక భూ కబ్జా లకు పాల్పడుతున్నారని విమర్శించారు. నగరంలో ఉండాలంటే ఎమ్మెల్యే మనిషి అయినా అయ్యి ఉండాలి, టీడీపీ కార్యకర్తలు అయినా అయ్యి ఉండాలి,లేదా అణిగిమణిగి అయిన ఉండాలి అన్న రీతిలో టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారని,అధికారం శాశ్వతం కాదు అన్నది వారు గుర్తించాలన్నారు. పేదలపై ప్రతాపం చూపడం,వీటిని ప్రచురించే మీడియాపై కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారని,అధికారుల మౌనం ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నగరంలో పదుల సంఖ్యలో జరుగుతున్న సంఘటనలు ఎమ్మెల్యే కు తెలిసే జరుగుతున్నాయని,పోలీసులపై ఒత్తిడి తేవడం వల్లే వారి అనుచరులు సైర విహారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అనంత వెంకటరామిరెడ్డి తోపాటు ఇతరులు అభిరుద్ది లో పోటీ పడ్డారని ఏనాడు దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు ప్రజాస్వామ్య యుతంగా అధికారులు పని చేయాలని,మేము అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ మాట్లాడుతూ రాష్టంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందా రెడ్ బుక్ రాజ్యాంగ నడుస్తోందా అర్థం కావడం లేదన్నారు. అనంతపురం నగరంలో రాప్తాడు,కదిరి ప్రాంతాల నాయకులు వచ్చి దాడులు కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. నాటి ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి నగర అభిరుద్ది పైనే దృష్టి సారించారని నేడు ఎమ్మెల్యే స్వలాభం కోసం పని చేస్తున్నారని పర్సెంటేజ్ ఇవ్వలేక పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని ఆరోపించారు. నగరంలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లో లేవని ఉన్నతాధికారులు ఉన్నా చర్యలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం అభిరుద్ది చేయండని తమ పాలకవర్గం కూడా అండగా ఉంటామన్నారు. మైనార్టీ విభాగం నగర అధ్యక్షులు మన్సూర్ మాట్లాడుతూ నగరానికి చెందిన నాసిర్ ఎస్సి లకు ఇవ్వాల్సిన పోస్ట్ ఇతరులకు ఇస్తే పిర్యాదు చేశారని,అలాంటిదేమి లేదని కలెక్టర్ ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ఫొటో తీస్తే టీడీపీ నేత రాయల్ మధు దాడి చేశారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మైనార్టీల పక్షాన నిలబడాలని దాడి చేసిన రాయల్ మధు పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,రహంతుల్లా,షరీఫ్,కుళ్లాయి స్వామి,కాకర్ల శీనా,ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులలో అవకతవకలు బయట పడేనా?



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవకతవకలు బయట పడకుండా అడ్డుకుంటున్నది ఎవరనేది అర్థంకాని పరిస్థితి. దశాబ్దాల కాలం నుంచి ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవినీతిని సామాజిక తనిఖీ బృందాలు కూడా బయట పెట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో లక్షలాది రూపాయల అవినీతి జరిగినట్లు సోషల్ మీడియా మీడియాలలో వచ్చిన అధికారులు స్పందించక పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అవినీతి పై అధికారులు స్పందించి ఎందుకు వెలికితీయడం లేదనేది అర్థం కాని పరిస్థితి. ఉపాధిహామి పనులకు వెళ్ళలేని వారి పేర్లు అసలు పనులకు వెళ్ళని వారి పేర్లు చాలా మంది ప్రభుత్వ అవుట్ సోర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగుల పేర్లు కూడా నమోదు చేసుకుని మీకింతా మాకింతా అనే కోణంలో ఎకంగా ప్రభుత్వంనే మోసం చేస్తున్న మోసం చేసే వారికే ఉపాధిహామి అధికారులు వత్తాసు పలుకు తున్నారనే ఆరోపణలు దావనంలా విన్పిస్తున్నాయి. అవినీతిని బయట పెట్టాల్సిన సామాజిక తనీఖీ బృందాలు కూడా వారి దారిలో వారు వెలుతూ ఎమీ చేయకుండానే లక్షలలో అవినీతి జరిగి వుంటే వందలలో అవినీతి జరిగినట్లు రిపోర్ట్ తయారు చేసి చేతులు దులుపుకుంటున్నారనే రోపణలు వస్తున్నాయి. ఉపాధిహామి పేరుతో అడవులలోనూ అణువుగాని చోటను ఉపాధి హామీలు చేపట్టారు. అయితే జెసిబిలితో కూడా పనులు చేసి ఉపాధి కూలీలు తీసినట్లు కూడా మస్టర్ నమోదు చేసుకొని బిల్లులు చేసుకుంటున్నారు. అయితే సంబంధించిన అధికారులు వారి ముడుపులు వారికి అందితే చాలు ఎవరు ఎట్లపోతే మాకేమి అన్న చందనంలా తయారయ్యారని మండల వ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి.

ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం అవినీతిని అరికట్టి నిజమైన వారికి న్యాయం చేయాలని మండల వ్యాప్తంగా వున్న ఉపాధిహామి కూలీలు కోరుతున్నారు. ఉపాధిహామి పనికి వచ్చే వారి కంటే పనికిరాని వారి పేర్లు ఎక్కువ మస్టర్లో నమోదు చేస్తుడటంతో చేసిన కష్టానికి కూడా తమకు కూలి సరిగా పడటం లేదని పలువురు ఉపాధి కూలీలు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## హంద్రీనీవా లైనింగ్ పనులు నిలిపివేయాలని ఫిబ్రవరి 4న మహాధర్నా

### – సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు నిలిపివేసి ఆయకట్టుకు నీరు అందించాలని ఫిబ్రవరి 4వ తేదీన హంద్రీనీవా కార్యాలయం వద్ద వామపక్ష పార్టీలు నాయకులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పేర్కొన్నారు. ఈ మహాధర్నాకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్‌లు ముఖ్య అతిథులుగా హాజరౌతారని ఆయన తెలిపారు. సోమవారం సీపీఐ జిల్లా ప్రధాన కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశంలో సి జాఫర్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాకు వరప్రసాదిని అయిన హంద్రీ నివా పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. గతంలో పామిడిలో జరిగిన సమావేశంలో చంద్రబాబు నాయుడు 6 వేలు క్యూసెక్కుల నీరు పెంచుతామని చెప్పడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పదివేల క్యూసెక్కుల నీటిని అందిస్తామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత రాయలసీమ జిల్లాకు ఆరు లక్షల నాలుగు వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు ఇచ్చే పథకాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో 3 లక్షల 45 వేలు ఎకరాలకు సాగునీరు తాగునీరు అందించాల్సింగా సరైన ప్రణాళికలు లేకపోవడంతో అనుకున్నస్థాయిలో నీరు అందడం లేదన్నారు. ప్రస్తుతం హంద్రీనీవా లైనింగ్ పనులు చేపడుతున్నారని, పదివేల క్యూసెక్కుల నీరు కాలువ వెడల్పు చేయకుండా ఏ విధంగా అందిస్తారని పేర్కొన్నారు. మల్యాల నుంచి 12 పంప్ సెట్లకు కాను 6 పంప్ సెట్లు పనిచేస్తోందన్నారు. వెంటనే లైనింగ్ పనులు ఆపి అయ కట్టు ద్వారా క్షణమే పిల్ల కాలవలు త్రవ్వి నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి, బి .కేశవరెడ్డి, నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. గోపాల్, ఎండి. సంజీవప్ప, పి . రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని కాపాడండి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపూర్ మున్సిపల్ పరిధిలోని ధన రోడ్ వెంకటేశ్వర కాలనీలో తమకు సర్వ హక్కుల గల భూమిని కొంతమంది దౌర్జన్యం చేసి కబ్జా చేయాలని పూనుకున్నారని వారి నుండి తమకు రక్షణ కల్పించి తమ భూమిని కాపాడాలని రుక్మందా, డి గంగాధరప్ప అనే బాధితులు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా బాధితుల మాట్లాడుతూ వెంకటేశ్వర కాలనీ లో ఉన్న సర్వేనెంబర్ 373 -1 ఏ పైకి ఉప్పర గోవిందప్ప నుండి 27- సెంట్లు కొనుగోలు చేసినట్లు రుక్మందా బాధితుడు తెలిపారు. ఇదేవిధంగా ఇదే సర్వే నెంబర్లో తాను కూడా ఉప్పర గోవిందప్ప నుండి 17 సెంట్లు భూమిని కొనుగోలు చేసినట్లు మరో బాధితుడు డి గంగాధరప్ప తెలిపారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ భూమి తమ ఆధీనంలో ఉందని ఆ స్థలానికి మున్సిపాలిటీ కి గుత్తు లు కూడా కడుతున్నామని చెప్పారు. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు ఈ భూమి తనదంటూ దౌర్జన్యం చేసి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి తమకు హక్కు గల భూమిని కబ్జాదారు నుండి రక్షించాలని బాధితులు కోరుతున్నారు.

# దళిత నాయకుడు గుడిసె దేవానంద్‌ను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్ర

### -కోర్టులో కేసు నడుస్తుండగా విచారణ జరపకుండానే నాన్ బెయిలబుల్ సెక్షన్లా ?
### – అధికార పార్టీ ఎమ్మెల్యే ఒత్తిళ్లతో దేవానంద్‌పై పోలీసుల వేధింపులు మానుకోవాలి
### – జిల్లా దళిత సంఘాల నాయకుల ఆగ్రహం, డిఐజికి ఫిర్యాదు





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దళిత నాయకుడు గుడిసె దేవానంద్‌ను రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కేందుకు కుట్ర జరుగుతోందని, కదిరి సీఐ అధికార పార్టీ అధికార పార్టీ ఎమ్మెల్యే కుందికుంట వెంకటప్రసాద్ ఒత్తిళ్లకు తలొగ్గి కేసులు పేరుతో ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని జిల్లా దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడిసె దేవానంద్‌పై వేధింపులు ఆపాలని ఉమ్మడి జిల్లాల దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నగరంలో అంబేద్కర్ విగ్రహం ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం నాయకులందరు ర్యాలీగా జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకుని డిఐజికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెపి నారాయణస్వామి, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప, జైబీమ్ సేన నాయకులు బికెఎస్ ఆనంద్‌లు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురము జిల్లాలోని కదిరి పట్టణానికి చెందిన దళిత నాయకుడు,బీజెపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్,కుటుంబ సభ్యులకు కదిరికి చెందిన షేక్ నసీరిన్ బేగంకు 2013లో స్థల వివాదం జరిగిందని, దీనిపై కదిరి మేజిస్ట్రేట్‌లో కేసు కూడా నడుస్తోందన్నారు. అయితే పదేళ్ల తరువాత రాజకీయ ప్రొద్బలంతో బాధిత షేక్ నసీరిన్ కుటుంబ సభ్యులు ఈనెల 17న సత్యసాయి జిల్లా ఎస్పీకు స్థల వివాదంలో న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారన్నారు. అయితే ఈ ఫిర్యాదుపై కదిరి సీఐ ఎలాంటా పూర్వపరాలు, కోర్టులో సివిల్ కేసు నడుస్తుండగానే అధికార పార్టీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఒత్తిళ్లకు తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా గుడిసె దేవానంద్, కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి నాన్ బెయిలబుల్ సెక్షన్లను పెట్టి దోషులుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించడాన్ని దళిత సంఘాలుగా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. గుడిసె దేవానంద్‌పై కేసులు, వివాదంపై డిఐజి వెంటనే స్పందించి రాష్ట్రంలో ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని కోరారు. గుడిసె దేవానంద్ కుటుంబాన్ని మానసిక క్షోభకు గురిచేసిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు మధుప్రసాద్, శాంతకుమర్, జీవీవీఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు బండారు చంద్ర, కదిరప్ప, జీవీఎస్ మల్లికార్జున, ఎస్సీ,ఎస్టీ ప్రజాసమాఖ్య మద్దెలచెరువు మల్లి, ఎంఎస్ఎఫ్ నగేష్, ఫక్కీరప్ప, అప్పా కమిటి నాయకులు బంగి ఓబుళపతి, వెంకి, ఓబులేసు, చిన్న ఆంజినేయులు, ఐక్యవేదిక నాయకులు రాజశేఖర్, చైతన్యకుమర్ శివశంకర్, రామకృష్ణతో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విచ్చలవిడి మద్యం అమ్మకాలను నియంత్రించాలి

### – జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ వినతి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లాలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడి మద్యం విక్రయాలను నియంత్రించాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మకు ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ జిల్లా సమితుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం నూతన మద్యం విధానంను తీసుకువచ్చి ప్రయివేట్ వ్యక్తులు మద్యం షాపులను నిర్వహణ టెండర్లు ఇవ్వడం ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు పెరిగిపోయాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు వెలిసి రాత్రి,పగలు తేడా లేకుండా మద్యం అమ్మకాలు సాగుతున్నాయని, గతంలో మాదిరిగానే అనుమతి పొందిన మద్యం షాపులకు అనుబంధంగా బెల్ట్ షాపులు అక్రమంగా నిర్వహించేందుకు కొందరు సిద్ధపడుతున్నారన్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు నామమాత్రంగా కేసులు నమోదు చేస్తున్నారే తప్ప అరికట్టలేకపోతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్ , ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ,నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ ,శ్రీనివాస్ ,సహాయ కార్యదర్శి రాంబాబు ,మహిళా సమాఖ్య నగర గౌరవ అధ్యక్షురాలు కమ్మక్క ,సింగనమల నియోజకవర్గం కార్యదర్శి లక్ష్మీదేవి, నగర ఉపాధ్యక్షులు యశోదమ్మ ,కళ్యాణి ,లలితమ్మ ,సుధామణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## మంచి పుస్తకాలు.. వ్యక్తిత్వ వికాస నేస్తాలు – ఎస్పీ

### – జిల్లా ఎస్పీకి పుస్తకాలు అందజేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : మంచి పుస్తకాలు మనిషి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే గొప్ప నేస్తాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి. బాబు, ఉపాధ్యక్షుడు జయనందన్ రెడ్డి, కవి, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ జిల్లా ఎస్పీని కలిసి సామాజిక, సాహిత్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రంగాల సమాచారాన్ని క్రోడీకరించి పుస్తకాలుగా వెలువరించడం అభినందనీయమన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు కళ, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక పరంగా గొప్ప నేపథ్యం ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల వేసవి విడిది పెనుకొండ గగన్ మహల్, బాబయ్య స్వామి దర్గా, ప్రజా కవి వేమన సమాధి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, హేమావతి ఆలయాలు, లేపాక్షి నంది విగ్రహం, తిమ్మమ్మ మర్రిమాను, భగవాన్ శ్రీ సత్య సాయి ఆధ్యాత్మిక, సేవలు మొదలైన విశేషాలపై మరిన్ని మంచి పుస్తకాలు, వార్తా కథనాలు వెలువరించాలని జిల్లా రచయితలు, పాత్రికేయులకు ఎస్పీ వి రత్న ఐపీఎస్ ఈ సందర్భంగా సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

## గుత్తి రోడ్డులో సంఘటన



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని గుత్తి రోడ్డు లో ఉన్న బల్ల కన్వెన్షన్ హాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సరళ దేవి కాలనీకి చెందిన యేసు నాయక్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో బస్సు ఢీకొన్న సంఘటనలో ఒక్కసారిగా ఆటోలో ఉన్న ముందర అద్దం పగిలి ముందుకు పడడంతో యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే మద్యం మత్తులో ఉన్న ఆటో డ్రైవర్ ఒక్కసారిగా డివైడర్ను దాటే సమయంలో బస్సును తానంతట తానే ఢీకొన్నాడని స్థానికులు తెలియజేశారు. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య 2025 సంవత్సరం క్యాలెండర్ ను సోమవారం అమరావతిలోని రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ కృష్ణ తేజ తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి ఆధ్వర్యం లో గ్రామపంచాయతీలను జనాభా , ఆదాయం ఆధారంగా అప్ గ్రేడేషన్ చేయడానికి శ్రీకారం చుడుతున్నందుకు ఏపిపిఎస్ఎఫ్ యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయడానికి తప్పక కృషి చేస్తామని పంచాయతీ కార్యదర్శులు అందరూ విన్నవించారు.గ్రామ పంచాయతీ పాలనపై తీసుకోబోవు నిర్ణయాలు పైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శులు సమాఖ్య ను కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు.డైరెక్టర్ ఇందుకు సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ ,అనంతపురం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ట్రెజరర్ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేషన్న శిక్షావలి, సాయిరాం, వెంకటేష్ నాయక్,వినయ్,నాగరాజు, బెనహర్, వెంకట్ నాయుడు పాల్గొన్నారు.

# మడకశిర కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

**- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందచేత.**

**-ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల , ఎంపీ పార్థసారథి.**

మడకశిర, మేజర్ న్యూస్ :మడకశిర కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు పార్థసారథి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను విన్నవించారు. విజయవాడ సచివాలయం లో సోమవారం వారు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి లో వెనుక బడిన మడకశిర ను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఆడిఓ కార్యాలయాన్ని మడకశిర లో ఏర్పాటు చేయాలని మంత్రి ని వారు కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు.



# ఎలక్ట్రికల్ వర్కర్స్‌కు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తా..

**- నేషనల్ ఎలక్ట్రిక్ డే సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ**

**- నగరంలో ఎలక్ట్రికల్ అండ్ ప్లంబిగ్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవం**

**- మీకు ఏ కష్టం వచ్చినా 24-7 అందుబాటులో ఉంటానన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ఎలక్ట్రికల్ వర్కర్స్ కు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానని... ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు. నేషనల్ ఎలక్ట్రిక్ డే అలాగే టౌన్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న వరసిద్ధి వినాయక ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎలక్ట్రికల్ వర్కర్స్, ప్లంబర్స్ తమకు కమిటీ హాల్ కావాలని విజ్ఞప్తి చేయగా ఇప్పటికే మున్సిపల్ అధికారుల దృష్టికి మీ సమస్యను చర్చించామని కచ్చితంగా వీలైనంత త్వరగా కమిటీ హాల్ కు స్థలం కేటాయిస్తారని భవన నిర్మాణాన్ని కూడా ప్రారంభించే విధంగా చొరవ తీసుకుంటానన్నారు. అలాగే ఎలక్ట్రికల్ వర్క్ చాలా ప్రమాదకరమని ఏమాత్రం చిన్న అజాగ్రత్తగా ఉన్న ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందన్నారు. అందుకే ఇలాంటి వారి కోసం ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ఎలక్ట్రికల్ వర్కర్, ప్లంబర్ పిల్లలకు విద్య విషయంలో రాయి తీలు ఉండే విధంగా కూడా చూస్తానన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టర్లు మీకు ఉపాధి దొరికే విధంగా కూడా చొరవ తీసుకుంటానన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకొస్తున్నారని జిల్లాలో సోలార్ విండ్ మిల్స్ చాలా వస్తున్నాయ న్నారు. 15వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని ఇందులో ఏమైనా ఉద్యోగ అవకాశాలు మీ పిల్లలకు వచ్చే విధంగా,




మెయింటెనెన్స్ వర్క్స్ మీకు వచ్చే విధంగా చూస్తానన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా 24%ఇ%7 అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ అసోసియేషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి ప్రకాష్, అనంతపురం టౌన్ అధ్యక్షుడు రవి కుమార్, ఉపాధ్యక్షుడు డి. బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటెల స్వామిదాస్, టిడిపి నాయకులు గోపాల్ గౌడ్, సెక్రెటరీ నాగరాజు, జాయింట్ సెక్రటరీలు భాస్కర్ యాదవ్, చంద్ర శేఖర్, కమిటీ మెంబర్లు షాషా, తిప్పేస్వామి, నరసింగా, హాజీవలి, గురుమూర్తి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే సాధ్యంకానిది ఏదీ ఉండదు : జిల్లా ఎస్పీ






**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఉద్యోగ సాధనలో పట్టుదల ఉంటే సాధ్యంకానిది ఏదీ ఉండదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. కానిస్టేబుల్ ఈవెంట్స్ లో అర్హత సాధించి మెయిన్స్ కు ఎంపికయిన ఎస్కేయు విద్యార్థులు 150 మందికి, జిల్లా హెూంగార్డులు 20 మందికి దాతల సహకారంతో జిల్లా ఎస్పీ గారు సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో మెయిన్స్ కు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. లక్ష్యం ఏర్పరుచుకుని నిరంతరం ఆదిశగా సాధన చేయడం వల్ల విజయం చేకూరుతుం న్నారు. కానిస్టేబుల్ ఉద్యోగ మెయిన్స్ పరీక్షలకు బాగా ప్రిపేర్ కావాల న్నారు. తల్లిదండ్రులు ఏమైనా అనుకుంటారనో ఉద్యోగ ప్రయత్నాలలో పాల్గొనడం కాకుండా ఇష్టంగా లోపం లేకుండా ప్రయత్నించాలన్నారు. లక్ష్యాన్ని చేరువయ్యేంత వరకు అలుపెరుగని శ్రమ ఉండాలన్నారు. ఆతర్వాత సమాజం మీకు తోడుగా ఉంటుందన్నారు. అనంతరం ఎస్కేయు విద్యార్థులకు, హెూంగార్డులకు ఎస్పీ చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, అనంతలక్ష్మి విద్యాసంస్థల వ్యవస్థాపకులు అనంతరాముడు, చల్లా శ్రీనివాసులు, సి.ఐ లు రాజేంద్రనాథ్ యాదవ్, క్రాంతికుమార్, ఆర్ ఐ రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఎస్సై విజయ్ కుమార్, ఆర్ ఎస్ ఐ జాఫర్, ఎస్కేయు విద్యార్థులు హెూంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుల హర్షం

కదిరి, మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం కు ఎంపిక చేయడం పై సోమవారం ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర నాథ్ హర్ష వ్యక్తం చేశారు. పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఎమ్మార్పీఎస్ నాయ కులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. 30 సంవత్సరాల పాటు మాదిగ జాతి అస్తిత్వం, ఆత్మగౌరవం విద్య ఉద్యోగ రంగాలలో జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేశారని తెలిపారు. ఆయన పోరాట ఫలితంగానే నేడు ప్రభుత్వాలు ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణకు చేయడానికి ముందు కు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక గంగన్న, ఎం ఈ ఎఫ్, ఎంఆర్పిఎస్ నాయ కులు శ్రీనివాసులు, ఆదినారాయణ, చిన్న



పయ్య నాగరాజు, అంజి, శ్రీనాథ్, నాగప్ప, నాగభూ షణం, విశ్వనాథ్, సూరి, ఆనంద్, రాజేష్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారూ.. తహశీల్దార్ కార్యాలయానికి సిబ్బందిని నియమించండి

**– అమడగూరు తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత – సిబ్బంది కొరతతో తిష్టవేసిన సమస్యలు**

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల తహసీల్దార్ కార్యాలయంలో గత ఆరు నెలలుగా సిబ్బంది లేక ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేయడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. నూతన గృహ మంజూరుకు పొజిషన్ సర్టిఫికెట్ కు, ఇంటి పట్టాలకు, పట్టా దారు పాస్ పుస్తకాల కోసం, భూముల కొలతల కోసం ప్రజలు తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చి సిబ్బంది కొరత వల్ల పనులు నత్త నడకనా సాగుతున్నాయి అని ప్రజలు వాపోతున్నారు. కలెక్టర్ సారూ ..స్పందించి తహసిల్దార్ కార్యాలయంలో నెలకొన్న సిబ్బంది కొరతను తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు. ప్రభుత్వం ఓ పక్క రీ సర్వే రెవిన్యూ గ్రామ సభలు ఫ్రీ హోల్డ్ పైనే దృష్టి సారించి రెవెన్యూ సిబ్బందిని రాత్రి పగలు పని చేయించు కుంటున్నారు. అయితే అమడగూరు తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న సిబ్బంది రీ సర్వేకే ఎక్కువ సమయం ఉండడంతో అసలే ఆరకొర సిబ్బంది వల్ల ఉన్న సిబ్బంది సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తహసీల్దార్ రామనాథ్ రెడ్డి అన్ని తానే వ్యవహరించిన ప్రజలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు న్నారు. అయితే మండలంలో పది గ్రామ పంచాయతీ లలో 15 రెవిన్య గ్రామాలు గాను ఐదు మంది వీఆర్వోలు విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన గ్రామాలకు వీఆర్వోలు లేక సమస్యలు ఎక్కడపడితే అక్కడ అన్న చందంగా తయారయ్యాయి. ఇకపోతే విలేజ్ సర్వేర్లు కూడా నలుగురు మాత్రమే ఉండడంతో రైతులు తమ పొలాలను సర్వే చేయించుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రధానంగా సంక్షేమ పథకాల కోసం రెవిన్యూ అధికారి నుంచి తాహ సిల్దార్ కు ప్రజలు వినతలు సమర్పించాల్సి అవసరం




ఉంటుంది. మండలానికి ఇద్దరు ఆర్ఐలు ఉండవలసింది ఒక్క ఆర్ ఐ కూడా లేకపోవడంతో రెవిన్యూ సమస్యలు ముందుకు కదలలేదు అని రైతులు వాపో తున్నారు. అలాగే సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ కూడా ఖాళీగా ఉండడంతో భూ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇక ప్రధానంగా విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు క్యాస్ట్, ఇన్కమ్ కోసం కంప్యూటర్ ఆపరేటర్ లేక కార్యాలయం చుట్టూ తిరుగుతు న్నారు. అయితే తహసిల్దార్ రామనాథ్ రెడ్డి, విద్యార్థులను నిరుద్యోగుల కష్టాలను చూసి ఓబులదేవరచెరువు తహసిల్దార్ కార్యాలయంలో క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ అప్లోడ్ చేస్తుండడంతో కొద్దిమేర విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అమడగూరు తహసీల్దార్ కార్యాలయంలో నెలకొన్న సిబ్బంది కొరతను తీర్చాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## పలు కాలనీలలోని సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడతాం...

**– ఆకుల విజయకుమార్ బాబు**

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని చైతన్య కాలనీ,బేల్దారి కాలనీలలో నెలకొన్న పలు సమస్యలను కాలనీ వాసులు నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయకుమార్ బాబు దృష్టికి తీసుక రావడం జరిగింది. కాలనీలలోన నీటి సమస్య, డ్రైనేజీ సమస్య,విద్యుత్ సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ ప్రజలు మాట్లాడుతూ గతంలో తాము ఎన్నికల సమయంలో మాత్రమే కనపడే నాయకులను చూసామని కానీ కాలనీలో సమస్యలు ఉన్నాయని తెలిపిన వెంటనే కాలనీలలోకి స్వయంగా వచ్చి సమస్యలను తెలుసుకోవడమే కాక అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కారమయ్యేలా చూడడం చాలా



సంతోషకరమని తెలియజేశారు.వెంటనే స్పందించిన ఆకుల విజయ్ కుమార్ బాబు నిజమైన ప్రజా నాయకుడని కాలనీ వాసులు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

## అసంక్రమిత వ్యాధులపై అవగాహన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అసంక్రమిత వ్యాదుల పై అవగాహన సర్వే కార్యక్రమాన్ని పుట్టపర్తి ప్రాథమిక వైద్య సిబ్బంది సోమవారం నిర్వహించారు. సర్వే కార్యక్రమము లో బాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పుట్టపర్తి పరిది లోని జగరాజుపల్లి శ్రీ సత్య సాయి జిల్లా ఎన్సిడి,ఆర్ బి కే ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత ఆకస్మిక తనఖి చేసి సిబ్బంది గృహములనందు అసంక్రమిత వ్యాదులు పై చేయు పరీక్షలను పరిశీలించి , అసంక్రమిత వ్యాదులు పై అవగాహన కల్పించుచు ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల జాగ్రత్తలు పాటించాలని, అశ్రద్ధ చేయరాదని, మంచి అలవాట్లు, ఆరోగ్య కరమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య కరమైన జీవనము సాగించాలని, పౌష్టికారము తీసుకొంటు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, లలితకుమారి సూపర్ వైజర్ వెంకట రమణ , ఎమ్మె హెచ్ పి అపర్ణా, ఆరోగ్య కార్యకర్త ప్రమీల, ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.



## నా ఆస్తిలో వాటా ఇవ్వాలని కుట్ర చేస్తున్నారు..

**– కలెక్టర్‌కు బాధితుడు బి. చంద్రశేఖర్ రెడ్డి వినతి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పెద్దల నుంచి సంక్రమించిన ఆస్తిలో వాటా ఇవ్వాలని గుర్తు తెలియని వ్యక్తులు నా రెండవ భార్య ఇద్దరు పిల్లలు అంటూ వాటా ఇవ్వాలని కుట్ర చేస్తున్నట్లు బి. చంద్రశేఖర్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు వినతి పత్రం ద్వారా వేడుకున్నారు. వివరాల్లోకెళితే... అశోక్ నగర్ లో నివాసముంటున్న బి. చంద్రశేఖర్ రెడ్డి గత 35ఏళ్ల కిందట రామంజినమ్మతో వివాహమై ఒక కుమారుడు రవీంద్రారెడ్డి కలడని తెలియజేశారు. అప్పటినుంచి ఇప్పటి వరకు తనకు ఇంకో పెళ్లి గాని పిల్లలు కానీ ఏమి జరగలేదని తెలిపాడు. ప్రస్తుతం అతనికి తమ పెద్దల నుంచి సంక్రమించిన ఆస్తిలలో హక్కు కల్పించాలని పూజారి పవన్ కుమార్, సంధ్యారాణి, పూజారి మణి తనపై వత్తిడి తీస్తూ ఇబ్బంది పెడుతున్నారని వాపోయాడు. తనకు వాళ్ళకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తనకు ఒక్కడే కుమారుడని తన భూమి కాజేయాలని దురుద్దేశంతో నన్ను బెదిరింపులకు గురి చేస్తున్నారని తనపై దయవుంచి సదరు విషయంపై విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను, జిల్లా ఎస్పీ లను కోరారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**– అధ్యక్ష, కార్యదర్శులుగా హెచ్. రాము, ఎన్.వంశీకృష్ణ**




రాయదుర్గం, మేజర్ న్యూస్: స్థానిక పార్టీ కార్యాలయంలో రాయదుర్గం పట్టణ ఎస్ఎఫ్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున తెలిపారు. అధ్యక్షులుగా హెచ్. రాము, ఉపాధ్యక్షులుగా దర్శన్ లోకేష్ మైలారా, ప్రధాన కార్యదర్శిగా ఎన్. వంశీకృష్ణ, సహాయ కార్యదర్శులుగా ఎన్. మోహన్, అజయ్, కమిటీ సభ్యులుగా అభి, దేవరాజ్, టి.వంశీ, భరత్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజీలేని పోరాటాలు చేయడానికి సంసిద్ధం కావాలని ఆయన సూచించారు. ఎస్ఎఫ్ఐ సంఘాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే రానున్న రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ, ప్రభుత్వ విద్య పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల పైన పోరాటాలు చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

## ఎస్టీయు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్ టి యు ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు రాష్ట్ర మున్సిపల్ కమిటీ కన్వీనర్ పని భూషణ్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలన్న ఉద్దేశంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఎస్ టి యు స్టడీ మెటీరియల్ ను రూపొందించారన్నారు. కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం అనురాధ, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు, ఉపాధ్యాయులు మహాదేవి ప్రసన్న సౌజన్య, జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, నగర నాయకులు నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలు...

**పశువులకు, గొర్రె పిల్లలకు నట్టల మందు పంపిణీ**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎన్ గుండ్లపల్లి మరియు విరుపాపల్లి గ్రామంలో సోమవారము పశు వైద్య సిబ్బంది పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఆవులు గొర్రెలు మేకలు ఎద్దులకు మందులు సరఫరా చేసి, అనారోగ్యంగా ఉన్న వాటికి చికిత్స చేయడం జరిగింది. గర్భకోశ పరీక్షలు మరియు చూలు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి గ్రామం నందు టిడిపి పార్టీ నాయకులు ఓబులేసు, దేవప్ప, నాగార్జున, శివప్ప, శివకుమార్ రమేష్, విరుపా పల్లి గ్రామం నందు టిడిపి పార్టీ నాయకులు రాధాకృష్ణ, పశువైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, బంధుక రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ పాల్గొన్నారు.

## మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు అందించడం సంతోషకరం..

**– ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రిస్వామి**



శింగనమల,మేజర్ న్యూస్ :ఉద్యమ నేత మాదిగల ముద్దుబిడ్డ ఎమ్మార్పీయస్ నాయకులు మందకృష్ణ మాదిగ అన్నకు పద్మశ్రీ అవార్డుగారికి అందించడం సంతోషకరమని టిడీపి పార్టీ జిల్లా ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొండిపోగుల ఎర్రిస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి పోరాటా సింహం, అలు పెరుగని ఉద్యమ కిరణం,ప్రధాని నరేంద్ర మోదీ చేత శభాష్ అనిపించుకున్న దళిత తేజం,జాతి ప్రయోజనం, ప్రగతి కోసం పని చేసిన నేత మందకృష్ణ మాదిగ పని చేశారని తెలియజేశారు.మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ దక్కడం చాలా సంతోషకరమని తెలిపారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ అన్నకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలని ఆయన తెలియజేశారు.



## మల్లేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం

అగళి మేజర్ న్యూస్: మండలంలోని హనుమనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లేశ్వర స్వామి దేవస్థానం గర్భగుడి పైకప్పు నిర్మాణానికి బొమ్మ రసన పల్లి గ్రామానికి చెందిన స్టేట్ బ్యాంక్ ఉద్యోగి మంజునాథ్ రూ.20 వేల రూపాయలను విరాళంగా అందజేసినట్లు టిడిపి ఎంపీటీసీ లు చంద్రప్ప,నాగోజి లు తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఉద్యోగి మంజునాథ్ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మహా మంగళహారతి తీర్థప్రసాదలను ఆయనకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రఘు, ఎంపీటీసీ చంద్రప్ప, నాగోజప్ప, మధు డి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి..

### జిల్లా కలెక్టర్కు విద్యార్థి సంఘాల వినతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నారాయణ కళాశాలలో జరుగుతున్న దారుణాలు దుర్ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సమాజవాది పార్టీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చక్రధర్ యాదవ్ ఏపీ విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో వారు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. గతంలో కలెక్టర్గా మీరు ఆర్ ఐ ఓ కు సూచించిన ఆయన ప్రైవేట్ విద్యాసంస్థలు కార్పొరేట్ కళాశాలలకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజేష్, అభిరామ్, సాయి పార్థు రవి చిదానంద హనుమంతు అశోక్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లల సమస్యను పరిష్కరించిన జనసేన నగర కార్యదర్శి కుమ్మర మురళీకృష్ణ

- సొంత నిధులతో కాలవ పై బండలు ఏర్పాటు..
- జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ ఆదేశాలు, నగర అధ్యక్షులు బాబురావు సూచనలతో పనులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యం ప్రజల మధ్య ఉండి స్థానికంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ పిలుపుమేరకు నగర అధ్యక్షులు పొదిలి బాబురావు సూచనలతో 41వ డివిజన్ జనశక్తి నగర్ లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరిస్తూ కాలనీ ప్రజల మన్ననలు పొందుతున్నారు జనసేన నగర కార్యదర్శి కుమ్మర మురళీకృష్ణ. వైసిపి హయాంలో కాలవ మంజూరు అయ్యిందని చెప్పి ఉన్న డ్రైనేజీ ని తీసివేసి ఆ తర్వాత వెయ్యకుండా ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూలుకు వెళ్లేందుకు పిల్లలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన జనసేన నాయకులు కుమ్మర మురళీకృష్ణ తన సొంత నిధులతో ఆ కాలవపై విద్యార్థులు ప్రమాదానికి గురి కాకుండా నడిచి వెళ్లే విధంగా జనసేన నాయకులు నూర్ భాషా, రమణ, మున్సిపల్ సిబ్బంది సహకారంతో బండలు వేయించారు. దీంతో కాలనీ ప్రజలు మురళీకృష్ణను అభినందించారు.



# విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించాలి..

- నారాయణ విద్యాసంస్థలపై యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- నారాయణ విద్యాసంస్థలలో ఫీజుతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి హాల్ టికెట్లు మంజూరు చేయాలి
- చరణ్ మృతిపై సుమోటోగా కేసు తీసుకొని నారాయణ విద్యాసంస్థలపై కేసు నమోదు చేయాలి
- ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ధర్నా



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కాసులకు కక్కుతి పడి నారాయణ విద్యాసంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్ ను సస్పెండ్ చేయాలని సోమవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం కలెక్టర్ వినోద్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మరణించి మూడు రోజులు అవుతున్న నేటికీ విద్యాశాఖ మంత్రి కి ఈ సంఘటన కనపడలేదా లేక తన క్యాబినెట్లో మంత్రి కళాశాల అని మౌనం పాటిస్తున్నారని మంత్రి నారా లోకేష్ ని ప్రశ్నించారు. కళాశాలలో జరిగిన సంఘటన సంబంధించి రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు కి విద్యార్థి సంఘాలుగా కంప్లైంట్ ఇచ్చిన ఇంతవరకు కళాశాల యాజమాన్యాల పైన కేసునమోదు చేయలేదని తెలిపారు. విద్యార్థి చనిపోయిన తర్వాత కనీసం పోలీసు వారు రాకనే అక్కడ రక్తపు మరకలు అన్ని చెరిపి వేసినా కూడా వాళ్లపైన కేసులు నమోదు చేయకుండా ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో నారాయణ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఒక విద్యా సంస్థ పేరుతో పర్మిషన్ తీసుకొని నారాయణ విద్యాసంస్థలు నడుపుతున్నప్పటికీ జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నారాయణ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రివర్గంలో నారాయణ విద్యాసంస్థల యాజమాన్య కాబట్టి మీరు ఆ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవడానికి భయపడితే తక్షణమే మీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్ ప్రాక్టికల్స్ పబ్లిక్ పరీక్షలు తొందరలో జరగబోతున్నాయి ఏ విద్యార్థికి కూడా ఫీజు పెండింగ్ ఉందని ఫీజుతో సంబంధం లేకుండా హాల్ టికెట్లు మంజూరు చేయాలని కోరారు. నారాయణ విద్యాసంస్థలలో ఫీజులు 5000 10,000 రూపాయలు పెండింగ్లో ఉన్నా కూడా విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మీరు కడితేనే



కళాశాలలో ఉండండి లేకుంటే మీ పిల్లలను పిలుచుకొని వెళ్లండి అని భయపెడుతున్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ఈ సంఘటన పైన విచారణ జరిపి నారాయణ కళాశాల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్, ఏఐడీఎస్ఓ నాయకులు మహేష్ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు చందు వంశీ గిరి సాయి సిద్ధూ గిరి సోము పృధ్వి జగదీష్ కైలాష్ హేమంత్ లోహిత్ రోహిత్ బాబ్జాన్ ప్రశాంత్ కార్తీక్ వినయ్ సర్లే యశ్వంత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మ విభూషణ్, పద్మశ్రీ అవార్డులు అందుకున్న బాలకృష్ణ మందకృష్ణ మాదిగకు హార్థిక శుభాకాంక్షలు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వద్దకు టిడిపి మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళు లర్పించారు ఇటీవల పద్మ విభూషణ్ బాలకృష్ణ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు రావడంతో టిడిపి నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు మండల కేంద్రంలోని అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్,ఎస్సీ సెల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద రాయుడు జింక సాయి ప్రసాద్,ఓబులేసు, నారాయణ, సంజీవ, చిన్నరాయుడు, పసల అశోక్ పెద్దన్న మిద్ది రామాంజనేయులు సురేష్ రామంజి నాగరాజు చిన్న రాయుడు రమేష్ మారాలా గంగాద్రి గంగప్ప నియోజకవర్గం నుంచి వచ్చిన టిడిపి , ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు డి సి నాగ ముద్దయ్య, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ మునిస్వామి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నరసింహులు ,ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అందులోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని కేసుల వివరాలు,పెండింగ్ కేసులను అడిగి తెలుసుకున్నారు. అక్రమ మద్యం ,నాటు సారా, కర్ణాటక మధ్యాన్ని, అడ్డుకట్టు వేయాలని సూచించారు. గతంలో కేసులు విషయంపై ఆరా తీశారు. అనంతరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పనితీరుపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బ్రాందీ షాపులను సైతం పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ నాగరాజు, ఎస్సై మనోహర్ రాజు, సిబ్బంది ఉన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# అర్జీల పరిష్కారం వేగవంతం అవ్వాలి

**31న నిర్వహించే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్‌ను విజయవంతం చేయాలి**

**గణతంత్ర దినోత్సవ వేడుకలు బాగా నిర్వహించడం పట్ల జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, అధికారుల బృందానికి ప్రసంశలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురము మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, మల్లికార్జున, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించి, వారి సమస్యలు సావధానంగా వినడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి 520 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మధ్యాహ్నాం రెండు గంటలలోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. కలెక్టరేట్లో పిటిషన్లను క్లుప్తంగా రాయాలని, ఈ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని, వేగంగా పిటిషన్లు రాసి ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం మరింత వేగవంతం అవ్వాలన్నారు.అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బాగా నిర్వహించారన్నారు. మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మున్సిపల్ కార్పొరేషన్, ఏడిసిసి బ్యాంక్ శకటాలు బాగా తయారు చేసి బహుమతులు గెలుచుకున్నాయని, శకటాలు, స్టాల్స్ ఏర్పాటు బాగున్నాయని, ఇందుకు బాగా పనిచేసిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అయా శాఖల అధికారుల బృందాన్ని జిల్లా కలెక్టర్ ప్రశంసించి, అభినందించారు. స్టాల్స్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, వారికి సర్టిఫికెట్ ఇచ్చామని, పోలీసులు కూడా స్టాల్ ఏర్పాటు చేసి సైబర్ నేరాల గురించి వివరించారని, అన్ని శాఖల అధికారులు స్టాల్స్ చక్కగా ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ఈ వేడుకల్లో కొన్ని లోపదోశాలు కనిపించాయని, భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాన్ని అయినా నిర్వహించే సామర్థ్యం అధికారులకు ఉండాలన్నారు, టీం మేనేజ్మెంట్ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో బాగా పని చేస్తున్న క్షేత్రస్థాయి స్థాయిలో ఉన్న అధికారులను కూడా అభినందిస్తామన్నారు.

31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్

ఈనెల 31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ ను నిర్వహించడం జరుగుతోందని, హార్టికల్చర్ డిడి, ఏపీఎమ్ఐపి పిడిలు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహణ కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కాంక్లేవ్ కు సంబంధించిన బ్రోచర్స్ తయారు చేయాలన్నారు. హార్టికల్చర్ కాంక్లేవ్ లో ఉత్పత్తిదారులు, కొనుగోలుదారులు, ఎగుమతి దారులు, ప్రొగ్రెసివ్ ఫార్మర్స్, ఎఫ్పిఓలు, యూనివర్సిటీల నుంచి శాస్త్రవేత్తలు, అనుబంధ విభాగాల నిష్ణాతులు, తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, ఉద్యాన శాఖ డైరెక్టర్ పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేట్ స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఏపీఎస్పీడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, సర్వే ఏడి రూప్ల నాయక్, ఎల్డిఎం నర్సింగరావు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డీఈవో ప్రసాద్ బాబు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసంతలత, రియాజుద్దీన్, తదితరులు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'యువగళం పాదయాత్ర' అధికారానికి మొదటి అడుగు

**- టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** యువ నాయకుడు నారా లోకేష్ తెలుగు దేశం పార్టీ పునర్జన్మకు మొదటి అడుగు యువ గలం పాదయాత్ర నేటితో 2 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భం గా అరాచక పాలనపై యువగలం పాదయాత్ర ఎంతో పార్టీ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువ న్యాయవాదులు రాష్ట్ర,జిల్లా లీగల్ సెల్ లోకేష్ యువగల పాదయాత్రలో పర్యటనలో పాల్గొని, వారికి తోడుగా మేమున్నామని న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేశారు. రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక ఘట్టం అన్న నారా లోకేష్ నిర్వహించిన యువగలం పాదయాత్ర. 11 ఉమ్మడి జిల్లాలో, 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 256 రోజులు, 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చబండ కార్యక్రమం 312 కిలోమీటర్లు ప్రతి అడుగులో ఆటంకం సృష్టించిన ఎక్కడ తగ్గకుండా సృష్టించిన ప్రతి సమస్యను సవాలుగా స్వీకరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నారా లోకేష్ కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా తెలిపారు.

## సూక్ష్మ సేద్య పరికరాల పంపిణీ పై సమీక్ష సమావేశం

**ఈ నెల 30న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా సూక్ష్మ సేద్య పరికరాలు పంపిణీ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** యోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీ వర్గాలతో



పాటు మిగతా అర్హత కలిగిన రైతులకు ఈ నెల 30వ తేదీ (గురువారం) ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా సూక్ష్మ సేద్య పరికరాల పంపిణీ జరు గుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైక్రో ఇరిగేషన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిరోజ్ ఖాన్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సూక్ష్మ సేద్య పరికరాల పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సూక్ష్మ సేద్య అధికారి మాట్లాడు తూ నియోజకవర్గంలో 5566మంది రైతులు సూక్ష్మ సేద్య పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో 2905 మంది రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో ప్రాథమిక పరిశీలన జరిగినట్లు చెప్పారు. 1022మంది రైతులు తమ 10 శాతం రైతు వాటా చెల్లించినట్లు చెప్పారు. ఎంపికైన రైతులకు ఈ నెల 30వ తేదీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా సూక్ష్మ సేద్య పరికరాలను పంపిణీ కార్యక్రమాన్ని ఉరవ కొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణం వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సూక్ష్మ సేద్య పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ రైతుల పొలాలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన ప్రాథమిక పరిశీలనకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## గర్సుగుట్టను లూటీ చేస్తున్న రైల్వే కాంట్రాక్టర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గర్సుగుట్టను లూటీ చేస్తున్న రైల్వే కాంట్రాక్టర్ పైన క్రిమినల్ కేసులను నమోదు చేయాలని సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రెవిన్యూ అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కసాపురం గ్రామం పొలం చెన్నప్ప కొట్టాల రోడ్ క్రాస్ దగ్గర సర్వే నంబర్ 424 ప్రభుత్వ గరుసుగుట్టను రైల్వే కాంట్రాక్టర్ అప్పారావు తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్ నుండి జానకమ్మ హెూటల్ వరకు లూప్ లైన్ రైల్వే లైన్ నిర్మాణం కొరకు ప్రతిరోజు 10 ట్రాక్టర్లతో హిటాచిని పెట్టి గర్సును లూటీ చేసి రైల్వే లైన్ కు ఉపయోగించడం జరుగుతున్నది. ఇప్పటికే లక్షలాది రూపాయలు విలువ చేసే గరుసును తరలించడం జరిగిందన్నారు. సోమవారం గర్సుగుట్ట ప్రాంతాన్ని, రైల్వే లైన్ జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి ట్రాక్టర్ డ్రైవర్లను, కాంట్రాక్టర్ వారి సిబ్బందిని కలిసి మాట్లాడడం జరిగినది. వారి దగ్గర ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పత్రాలు పొందకుండానే ఏదేక్షగా ప్రభుత్వ భూమిలోని గర్సుగుట్టను తోడుకొని రైల్వే లైన్ కు ఉపయోగించుకోవడం జరుగుతున్నది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలములో గరుసును తోడుతున్న హిటాచిని, వాహనాలను సీజ్ చేసి, రైల్వే కాంట్రాక్టర్ మీద క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుపుతున్నామన్నారు. ఆ ప్రాంతాలను సందర్శించిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు నారాయణ, షేక్షావలి, భాష, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు స్వీయ రక్షణ చర్యలపై అవగాహన

**-ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాలికలు ప్రస్తుత సమాజంలో చోటు చేసుకుంటున్న దారుణ ఘటనల పట్ల అవగాహన కలిగి, భవిష్యత్తులో తమను తాము రక్షించుకునేందుకు అవసరమైన చర్యలపై అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని చిన్న ముష్టూర్ వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ బాలికలకు స్వీయ రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌమార దశలో ఉన్న బాలికల స్వీయ రక్షణ లో భాగంగా జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్, సహాయ కలెక్టర్ వినూత్న ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్వీయ రక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మైనో ధైర్యం కలిగి ఉండాలని తెలిపారు. బాలికలు తమను తాము రక్షించుకోవడంలో అవసరమైన మెలుకువలు నేర్చుకొని వాటిని అధిగమించాలని అవగాహన కల్పించారు. ఎలాంటి దారుణమైన ఘటనలు చోటు చేసుకున్నా, వాటిని అధిగమించి మనోధైర్యంతో ఎదుర్కొని తమ భవిష్యత్తును ఆనందమయం చేసుకోవాలని, చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి, కరాటే కోచ్ మురళి కృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా బేగం, హెచ్. పద్మ, ఆర్ డి టి బృందం పాల్గొన్నారు. **బాలికల జూనియర్ కళాశాలలో :** స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు స్వీయ రక్షణ చర్యలపై అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ ఉమారాణి, కళాశాల ప్రిన్సిపల్ అవగాహన కల్పించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు స్వీయ రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అరుణాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్. రబియా, రాజేశ్వరి, తిరుపాల్ బాయ్, ఆర్ డి టి కల్చరల్ టీం, కరాటే మాస్టర్, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో మేలైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తాను - టీడీపీ నాయకులు బసవరాజ్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు




సాధించిన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాలపురం బసవరాజు ఆధ్వర్యంలో బహుమతులు అందిస్తామని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ పూలచర్ల నందు 500మంది విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందించారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు రెండవ బహుమతిగా పదివేల రూపాయలు మూడవ బహుమతిగా 5వేల రూపాయలు బహుమానం ప్రకటించి మేలైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయం పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రిస్వామి ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి బసవరాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నగేష్ రెడ్డి, గోపాల్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ వితరణ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాయదార్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ఆ గ్రామ ప్రజలు మైకు మల్టీస్పీకర్ సిస్టంను వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లపల భాస్కర్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడితూ మాయదార్లపల్లి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మర్రిస్వామి, వైస్ చైర్మన్ ఈరన్న, గ్రామపెద్దలు రంగప్ప, పెద్దన్న, మంజప్ప,తిప్పేస్వామి బొమ్మలింగప్ప, గోవిందప్పలు పదఐదువేలరూపాయలు విలువైన మైక్ సెట్ అం దిచటంతో సంతోషంగా ఉందని,విద్యార్థుల సౌకర్యం ఉపయోగి స్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలసహకారం ఎంతో అవసరమని, వారి సహకారంతో విద్యార్థులకు మంచి విద్యను అందిస్తామన్నారు. దాతలు మాట్లాడుతూ మైకు పాఠశాలలో కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులకు మైకులో



మాట్లాడించడం వల్ల వారికి స్టేజ్ ఫియర్ పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మధు, లింగారెడ్డి, సరోజ, మైలరప్ప, ధనుంజయ, అంగన్వాడి సిబ్బంది పారవమ్మ, సుమ గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఎకరాకు 3 నుంచి 5 క్వింటాళ్ల పప్పుశనగ దిగుబడి

## – మాలాపురం గ్రామ పొలాల్లో పప్పుశనగ పంట కోత ప్రయోగాలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండలం లో రైతులు రబీలో సాగుచేసిన పప్పు శనగ పంట కోత దశలో ఉందని, వ్యవసాయ శాఖ, ముఖ్య ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మండల పరిధిలోని మాలాపురం గ్రామ పొలాల్లో గణాంకాల అధికారి పి సాంబశివుడు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి జె. రాఘవేంద్ర సంయుక్తంగా సోమవారం పంట కోత ప్రయోగాలకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన ఎం రామాంజనేయులు తన సొంత పొలంలో సాగు చేసిన పప్పు శనగ పంటను తొలగించి దిగుబడి లెక్కించినట్లు తెలిపారు. 5×5 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న పప్పుశనగ పంటను తొలగించి లెక్కించగా 3.050 కేజీల దిగుబడి వచ్చినట్లు వెల్లడించారు. మండల వ్యవసాయ అధికారి హెచ్ .పెన్నయ్య మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల్లో భాగంగా మండల వ్యాప్తంగా పప్పుశనగ సరాసరి 3 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నూర్ మహమ్మద్, గ్రామ వ్యవసాయ సహాయకులు యోగానంద్, ఏ ఎస్ ఓ పర్వతప్ప, గ్రామ రెవెన్యూ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం సంతోషకరం

## – కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తాడిపత్రి మేజర్ న్యూస్: మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం సంతోషకరం ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. పట్టణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంద కృష్ణ మాదిగ కి కేంద్ర ప్రభుత్వము 76వ గణతంత్ర దినోత్సవంరోజున పద్మశ్రీ అవార్డు ఇచ్చిన శుభసందర్భంగా తాడిపత్రిపట్టణ అధ్యక్షులు పి. రాజారత్నం మాదిగ తాడిపత్రిపట్టణ ప్రధాన కార్యదర్శి శివుడు మాదిగ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారు ఏబీసీడీ వర్గీకరణ కోసం 1994 జులై 7తారీఖున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించిన దినం నుంచి 30 సంవత్సరాలు నిరంతరం పోరాటం చేస్తూనే సామాజిక న్యాయం కోసం కూడాపోరాటం చేస్తూ నిరంతరం జాతి ప్రయోజనాల కోసమే కాకుండా ఎన్నో పథకాలకు సృష్టికర్త మంద కృష్ణ మాదిగ అన్నారు. ప్రజల సమస్యల పైన న్యాయమైన పోరాటాలు చేస్తూ మంద కృష్ణ మాదిగ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డును ప్రకటించడంతో దేశంలోని మాదిగ మరియు మాదిగ ఉపకులాల వారు గర్వించదగ్గ విషయము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల మాదిగ మహిళా




నాయకురాలు, సి . బాబయ్య మాదిగ వికలాంగుల అధ్యక్షుడు గంగరాజు మాదిగ నాయకులుజి పులి లక్ష్మీనారాయణ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాందాస్ మాదిగ, ఓబులేష్ మాదిగ పెద్ద పడమల తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు హర్షనీయం..మాసూలు చంద్రమోహన్



శింగనమల,మేజర్ న్యూస్ :హిందూపురం ఎమ్మెల్యే నటుడు నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం హర్షణీయమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ తెలిపారు,పలు రంగాల్లో విశేషమైన సేవలు అందించిన బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం సంతోషకరమని బాలకృష్ణ 50 సంవత్సరాలుగా హీరోగా ప్రజాప్రతినిధిగా తనదైన ముద్ర వేశారని తేలిపారు.గత 20 సంవత్సరాలుగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ గా సేవలు అందిస్తూ వేలాది మందికి క్యాన్సర్ నుంచి విముక్తి కల్పించారని అన్నారు.బాలకృష్ణ తండ్రి ఎన్టీఆర్ తగ్గ తనయుడిగా నిరూపించుకుని వరుస విజయాలతో రాణిస్తూ అటు రాజకీయాల్లోనూ ఇటు సేవ రంగంలోనూ విశేష సేవలు అందిస్తున్న బాలకృష్ణ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ కొండమీద వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శ్రీ కొండమీది వెంకట రమణ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 5 వ తేదీనుంచి జరగనున్నాయి.12 వ తేదీన రథోత్సవం ఉంటుంది. బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలు శాసన సభ్యులు బండారు శ్రావణి శ్రీ సోమవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయ సముద్రంకు చెందిన నాయకులు కేశన్న, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, యస్. నారాయణ స్వామి, ధర్మకర్త నారాయణ స్వామి,రవీంద్ర, కరణం చంద్ర కాంత్ స్వామి, ఆలయ అర్చకులు, కార్యనిర్వాణాధికారి సాకే రమేష్ బాబు పాల్గొన్నారు.